ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 10, జూన్ 2026 16 పేజీలు


16వ పేజీలో...

## జాతీయ బ్యాంకులను మరిపించే విధంగా కోపరేటివ్ బ్యాంకు సేవలు

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




# ఖమ్మంలో దారుణం

2వ పేజీలో...

**బాలికపై అత్యాచారం**
**ఆలస్యంగా వెలుగులోకి**
**మూడంతస్తుల భవనం పై కిందికి నెట్టిన రాక్షసుడు**
**12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసేందుకు యత్నించిన కీచకుడు**
**పోలీసుల అదుపులో నిందితుడు**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : ఖమ్మం నగరంలో ఘోరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. మానవత్వం మంట కలిసేలా జరిగిన ఈ సంఘటన రెండు రోజుల తర్వాత వెలుగులోకి రావడంతో ఖమ్మం నగర ప్రజలు దిగ్భాంతికి గురయ్యారు. ప్రశాంతమైన ఖమ్మం నగరంలో జరిగిన ఈ ఘటన ఒక్కసారిగా కలకలం లేపింది. ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్‌లో 48 ఏళ్ల మానవ మృగం 12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, హత్య చేయబోయిన ఘటన ప్రతి ఒక్కరిని తలదించుకునేలా చేసింది. అభం శుభం తెలియని చిన్నారిని మృగంలా తాగరాని చోట తాకి ఆశిష్టలకు ఎదిరించిన పాపానికి మూడంతస్తుల భవనం పైనుంచి తోసేసిండు ఒక మానవ మృగం. రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతమైన ఖమ్మంలో ఇలాంటి మానవ మృగం ఉండడం ప్రతి ఒక్కరిని కలచివేసింది..



**ముందు పాపను కాపాడుకుందాం.. నేనున్నా! : పొంగులేటి**

ఈనెల ఆరవ తేదీన సంఘటన జరిగినప్పటికీ మంగళవారం ఉదయం వెలుగులోకి రావడంతో ఖమ్మంలోని పలు రాజకీయ పార్టీలు వివిధ ప్రజా సంఘాలు తీవ్రంగా స్పందించాయి.. సంబంధిత మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ విషయం మీడియాలో పొక్కడంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. సంబంధిత బాలికకు మెరుగైన వైద్యం అందిస్తామని భరోసాని ఇచ్చారు. పోలీసులు వెంటనే స్పందించి


16 లో..

# వేశ్య కాంతల చెరువును.. మింగేస్తున్న వైట్ కాలర్స్

**దోసుకున్నోళ్లకే దోచుకున్నంత...**

**ఆక్రమణకు గురైన చెరువు, ఎఫ్ టి ఎల్, ప్రదేశం**

సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త

సత్తుపల్లి రైతాంగానికి ఆయువుపట్టుగా ఊరు ముందు ఉన్న వేశ్య కాంతల చెరువు ఆక్రమణదారుల చేతిలో బందీగా, వైట్ కాలర్స్ నిలువునా చెరువునే మింగేశారు. సత్తుపల్లి పట్టణం విద్యా, వైద్య, వ్యాపార, రంగాల్లో దినదినాభివృద్ధి చెందటం, దీనికి తోడు సిరులు కురిపిస్తున్న సింగరేణి కాలరీస్, ఉండటంతో నగరంలో భూములు రేట్లు ఆకాశాన్ని అంటుతు న్నాయి. కొందరు అక్రమార్కులు వేశ్య కాంతల చెరువు మీద కన్నేసి, చెరువుశికం భూములతో పాటు, పక్కనే ఉన్న ఎన్టీఆర్ కాలువ ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్ టి ఎల్)బాగాన్ని కూడా


12వ పేజీలో...

# పేదల సంక్షేమం, అభివృద్ధే.. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

*అశ్వారావుపేట రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:*

పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి

# ఖమ్మంలో దారుణం

మొదటి పేజీ తరువాయి..

సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోక్సో కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది... వెలుగులోకి వచ్చింది ఇలా.... ఖమ్మం నగరంలోని టూ టౌన్ లో గల రాపర్తి నగర్ లో ఈ ఘటన వెలుగు చూసింది. ఈనెల ఆరవ తేదీన లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న గౌస్ అనే వ్యక్తి రాపర్తి నగర్ లో ఒక భవనంలో నివాసం ఉంటున్నాడు. అతని ఇంటికి పని నిమిత్తం వెళ్లిన 12 సంవత్సరాల బాలికపై అతని కన్ను పడింది. మృగంలా ఆ బాలికపై ఆ బాలిక పట్ల గౌస్ ప్రవర్తించాడు. తాకరానిచోట తాకి బాలికను ఇబ్బంది పెట్టాడు.. అతని చేష్టలకు భయపడిన బాలిక తనని ఏం చేస్తున్నాడు అని వణుకుతూ బయటకు వచ్చింది.. ఈ విషయాన్ని సంబంధిత బాలిక ఎవరికి చెబుతుందోనని భావించిన గౌస్ బాలికను మూడంతస్తుల పై నుండి కిందకు నెట్టివేశాడు.... తీవ్రమైన రక్తస్రావంలో ఉన్న బాలికను చూసిన స్థానికులు వెంటనే బాలిక తల్లిదండ్రులకు సమాచారం అందించారు.. అక్కడికి చేరుకున్న బాలిక తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతూ బాలికను తీసుకొని వెంటనే ఖమ్మం నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లారు.. ఏమి జరిగిందో తెలియక తల్లిదండ్రులు గుండెలు అలిసేలా రోదించారు.. అప్పటికే బాలిక స్పృహ తప్పి పోవడంతో ఏమి జరిగిందో తెలియక తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురయ్యారు. వైద్యుల చికిత్సతో స్పృహ నుండి కోలుకున్న బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది.. అప్పటికే బాలికకు జరిగిన విషయం బంధుమిత్రులకు తెలియడంతో వారందరూ ఆసుపత్రి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.. విషయాన్ని వెంటనే పోలీసులకు తెలిపారు.. మతిస్థిమితం లేకుండా ఉన్న బాలికకు వైద్యులు చికిత్స అందించి చికిత్స అందించారు. .....విరిగిన వెన్నుపూస, పక్కటెముకలు, కాళ్ళు, చేతులు....మూడంతస్తుల భవనం పైనుంచి బాలిక కింద పడటంతో పక్కటెముకలు విరిగిపోయాయి. వెన్నెముక పూర్తిగా దెబ్బతిన్నది. కాళ్లు, చేతులు విరిగాయి.రక్తం మడుగులో పడి ఉన్న బాలికను గుర్తించిన స్థానికులు వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు.వైద్యులు మొదట వైద్యం చేయడానికి నిరాకరించినప్పటికీ బంధువులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు వైద్యం అందించారు. అవసరమైతే మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తీసుకెళ్లాలని తల్లిదండ్రులు వైద్యుల్ని ప్రాధేయపడటంతో చికిత్స అందించారు. కొద్ది గంటల తర్వాత బాలికకు స్పృహ రావడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే లారీపై భవనం పైనుంచి నెట్టిన గౌస్ అనే వ్యక్తి అక్కడ ఎలాంటి ఆధారాలు లేకుండా చేసేందుకు ప్రయత్నం చేశాడు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఖమ్మం నగరంలోని టూ టౌన్ పోలీసులు రంగ ప్రవేశం చేసి సంబంధిత సాక్ష్యాలను సేకరించారు.

అనంతరం అతనిని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై ఖమ్మంలోని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పోలీసుల్ని కలిసి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. రాజకీయ ఒత్తిళ్లకు తలగ్గొతే సహించేది లేదని హెచ్చరించారు. కాగా గౌస్ తరపున అతనిని రక్షించేందుకు ఖమ్మం కు చెందిన అధికార పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే కనుక వాస్తవం అయితే సంబంధితమాజీ కార్పొరేటర్ల పై ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని బాలిక కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఏది ఏమైనా ఈ ఘటన ఖమ్మం ప్రజలను కలిసివేసింది. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు,అధికారులు ఇలాంటి చర్యలను ఉపేక్షించవద్దని భవిష్యత్తులో మరొక ఘటన జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

**ముందు పాపను కాపాడుకుందాం.. నేనున్నా!**

**ఖమ్మం ఘోరంపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆవేదన**

**బాధితురాలికి 'నిమ్స్'లో అత్యున్నత వైద్యం..**

**నిందితుడికి కఠిన శిక్ష తప్పదు**

ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేష్ కుమార్తెపై జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని, నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్‌తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. "ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం, అధైర్యపడకండి.. నేనున్నా" అని ధైర్యం చెప్పారు.

బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నీ టినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.



## మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు అరెస్ట్

**బాలిక వివరాలు బహిర్గతం చేస్తే కేసులు నమోదు చేస్తాం**

**ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడి ఆమెను ఐదు అంతస్తుల భవనం పైనుంచి కిందికి తోసివేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడ్ని సోమవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఖమ్మం నగర ఏసిపి ఎస్వీ రమణమూర్తి తెలిపారు. ఈనెల 6న ఖమ్మం నగరంలో ఒక మైనర్ బాధితురాలి పై అత్యాచార యత్నం చేసి బిల్డింగ్ పై నుండి కిందకు తోసినాడని సోమవారం రాత్రి బాధితురాలు తండ్రి ఖమ్మం 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా హత్యయత్నం, పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించి బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి, వైద్య పరీక్షలు చేయించడం జరిగినది . ప్రస్తుతం సేకరించిన ఆధారాల ప్రకారంగా ఈ కేసులోని నిందుతుడు షేక్:గౌస్, 57 సం.లు, కార్ డ్రైవర్, నివాసం:రాపర్తి నగర్, జె .ఫ్రైడ్ అపార్ట్ మెంట్, ఖమ్మం అను అతన్ని కేసు నమోదు అయిన 24 గంటల లోపు అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్ట్ నందు హాజరు పరిచరని . ప్రస్తుతం కేసు విచారణ లో ఉన్నందున, మిగిలిన వివరాలు పూర్తి దర్యాప్తు అనంతరం తెలియ పరుస్తామని ఎసిపి తెలిపారు . ఇట్టి సంఘటన పై పోలీస్ కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇట్టి కేసు లో బాధితురాలు అయిన బాలిక యొక్క ఫోటో లను గాని, పేరు వివరాలను గాని బహిర్గత పర్చుతూ సోషల్ మీడియా లో సర్క్యూలేట్ చేస్తే, పోక్సో యాక్ట్ !! తీవిలీ యాక్ట్ ప్రకారంగా కేసులు నమోదు ఎసిపి రమణమూర్తి తెలిపారు.

# అంగుళం కూడా ప్రభుత్వ భూమిని వదలొద్దు

**వేశ్యకాంతల చెరువును సమగ్ర సర్వే చేయండి**

**వార్త కథనానికి స్పందించిన మంత్రి పొంగులేటి**

**సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న ఎవరైనా సరే, చివరకు తన దగ్గర ఉన్న సరే, అంగుళం భూమి కూడా ఉండటానికి వీల్లేదని, సమగ్ర సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. వార్త దినపత్రికలో మంగళవారం ప్రభుత్వ ఉపాధ్యాయుని చేతిలో కోట్ల రూపాయలు విలువైన 14,2 కుంటల ఎకరాల భూమి కబ్జా అనే కథ నాన్ని అధికార పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించినమంత్రి,అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లో పలు కార్యక్రమాల పర్యటన కు వెళుతూ మధ్యలో సత్తుపల్లిలోని ఊరు ముందు ఉన్న వేశ్య కాంతల చెరువును



మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు. వేశ్య కాంతల చెరువు లోతట్టు, బయట భూ విస్తీర్ణం వివరాలను సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, శాఖల అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు కలిసి యుద్ధ ప్రాతిపదికన సర్వే చేసి ప్రభుత్వ భూమి గుర్తించాలని అంగుళం భూమి ఎవరు వద్ద ఉండటానికి వీల్లేదని, చివరకి నా దగ్గర ఉన్నమిన హాయింపు లేదని మంత్రి పొంగులేటి అధికారులతో అన్నారు. ఈ చెరువు యొక్క ప్రభుత్వ, బంచ్ రాయి, భూముల సర్వే నంబర్లు లో భూ విస్తీర్ణాన్ని తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, సర్వేర్లు తిరుపతిరావు, నాగు, నక్స ను పరిచి మంత్రి పొంగులేటి కి చూపించారు. యుద్ధ ప్రాతిపదికన సర్వే చేసి ప్రభుత్వ భూమి గుర్తించాలని అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహా, నీటిపారుదల శాఖ డీఈలు, టి సతీష్ , మరియన్న, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు,

మట్టా ప్రసాదు, విరివాడ అపర్ణ నాగభూషణం, తదితర కౌన్సిలర్స్ తో పాటు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్, తదితర అధికారులు అన అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి బదిలీ

**-- ఇంచార్జీగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నల్ల నారాయణరెడ్డి బదిలీ అయ్యారు. వైద్య ఆరోగ్య శాఖలో జరుగుతున్న సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఆయనను బదిలీ చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. హుజురాబాద్‌లో సుదీర్ఘ కాలంగా సేవలందించిన డాక్టర్ నారాయణరెడ్డిని వికారాబాద్ జిల్లాలోని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేశారు.

**-- ఇంచార్జీ సూపరింటెంట్‌గా బాధ్యతల స్వీకరణ...**

సాధారణ బదిలీల్లో భాగంగా డాక్టర్ నారాయణ రెడ్డిని పరిగి ఆసుపత్రికి బదిలీ చేసినప్పటికీ, హుజురాబాద్ ఆసుపత్రి సూపరింటెంట్ స్థానంలో ప్రభుత్వం ప్రస్తుతానికి ఎవరినీ పూర్తిస్థాయిలో నియమించలేదు. దీంతో ఆసుపత్రి పరిపాలనా విభాగానికి, రోగులకు అందే వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం అదే ఏరియా ఆసుపత్రిలో సీనియర్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డికి సూపరింటెంట్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. అధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఇంచార్జీ సూపరింటెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ముగిసిన వేసవి హాకీ శిక్షణ శిబిరం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

గత నెల రోజులకు పైగా హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న వేసవి హాకీ శిక్షణ శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ హాజరై శిక్షణ పొందిన విద్యార్థులను అభినందించి ధ్రువ పత్రాలను అందజేశారు.

# మండలంలో విషాదం

## చెరువులో దూకి యువకుడు బలవన్మరణం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 9 (ప్రభాతవార్త):*

అశ్వారావుపేట మండలం దబ్బతోగు కాలనీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఓ ఇరవై ఏళ్ల యువకుడు చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దబ్బతోగు కాలనీకి చెందిన సరియం కాంత్ కుమార్ (20) అనే యువకుడు



మనస్తాపంతో స్థానిక చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు తక్షణమే స్పందించి, చెరువులో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పటికే యువకుడు మృతి చెందడంతో కాలనీలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. అనంతరం పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, యువకుడి ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నారు.

# తప్పుడు రిపోర్ట్ ఇచ్చారనే ఆరోపణల నేపథ్యంలో వివాదం

## - బెదిరింపులపై పోలీసు కేసు నమోదు -

## దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ హరి

*ముదిగొండ (ప్రభాతవార్త ముదిగొండ:*

ఖానాపురానికి చెందిన బాణాల రమ్య అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముదిగొండ గ్రామానికి చెందిన మల్లరపు ఉపేందర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు ఎస్ఐ హరిత కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదు వివరాల ప్రకారం, బాణాల రమ్య ముదిగొండలో ఆల్ఫా డయాగ్నొస్టిక్ సెంటర్ ల్యాబ్‌ను నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో జూన్ 1, 2026న మల్లరపు ఉపేందర్ ఆమె ల్యాబ్‌లో వైద్య పరీక్షలు చేయించుకోగా, కొలెస్ట్రాల్ శాతం అధికంగా ఉందని రిపోర్ట్ వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం ఉపేందర్ హైదరాబాద్‌లోని మరో ల్యాబ్‌లో అదే పరీక్ష చేయించుకోగా, కొలెస్ట్రాల్ స్థాయి సాధారణంగా ఉందని రిపోర్ట్ వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో తనకు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారనే ఆరోపణతో బాధితురాలిని డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ముగ్గురు వ్యక్తులను ల్యాబ్‌కు పంపించి బెదిరింపులకు పాల్పడ్డాడని, ముదిగొండకు చెందిన ఒక పెద్దమనిషి వద్ద సెటిల్‌మెంట్ చేసుకోకపోతే ఇబ్బందులకు గురిచేస్తామని హెచ్చరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

# వడదెబ్బతో మహిళ మృతి ?

*దుమ్ముగూడెం (ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ లోనున్న వలస గొత్తి కోయ గ్రామమైన గద్దమడుగు గ్రామానికి చెందిన మడకం గంగమ్మ ( 38) అనే మహిళ వడదెబ్బకు గురై మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతురాలు గంగమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం లక్ష్మీ పురం పి హెచ్ సి కి కుటుంబ సభ్యులు తరలించి చికిత్సలు నిర్వహించారు కాగా ఆమె తిరిగి ఇంటికి వచ్చిన తరువాత మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు

# అక్రమ ఇసుక మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం

## ప్రత్యేక వ్యూహంతో 16 ట్రాక్టర్లు పట్టివేత - అక్రమార్కులకు సీఐ మురళీ హెచ్చరిక

*ముదిగొండ (ప్రభాతవార్త*

ముదిగొండ, మండలం:మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. చిరుమర్రి – సువర్ణాపురం ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళ అక్రమంగా ఇసుక తరలిస్తున్న 16 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని స్వాధీనం



చేసుకున్నారు.సీఐ మురళీ ఆదేశాల మేరకు ఎస్సై అశోక్ ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేశారు. తన సిబ్బందితో కలిసి సాధారణ ప్రయాణికుల్లా ఆటోలో ప్రయాణిస్తూ అక్రమార్కుల కదలికలపై నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు.అక్రమార్కుల ఎత్తుగడలను తిప్పికొడుతూ ఎస్సై అశోక్ తనదైన తెలివితేటలతో ఆపరేషన్‌ను విజయవంతం చేశారు. రాత్రివేళల్లో సైతం అప్రమత్తంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బంది కృషిని స్థానికులు అభినందిస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. పట్టుబడిన 16 ట్రాక్టర్లపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మురళీ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారెవరినీ ఉపేక్షి ంచము. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు.

# ఏన్కూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ ప్రాంగణంలో అగ్నిప్రమాదం.

*ఏన్కూరు, జూన్ 09, (ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ఏనుకూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.రోజురోజుకు పెరుగుతున్న ఎండలు తీవ్రత..అధిక ఉష్ణోగతల ప్రభావం కారణం గానే బ్యాంకు ప్రాంగణంలో జనరేటర్ పేలడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది.ప్రమాదం జరిగిన సమయంలో బ్యాంకు సిబ్బంది తోపాటు ఖాతాదారులు కూడా తమ అవసరాలు నిమిత్తం బ్యాంకుకు వచ్చారు. బ్యాంక్ ఆవరణములో ఉన్న జనరేటర్ మిషన్ నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దీంతో అక్కడ భయం దోళన నెలకొంది.మంటలు క్షణాల వ్యవదిలోనే జనరేటర్ అంతా వేగంగా వ్యాపించడంతో పెద్ద ఎత్తున నల్లటి పొగ లు ఆకాశాన్ని కమ్మేశాయి.దీనిని గమనించిన బ్యాంకు సిబ్బంది..స్థానికులు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొని చ్చేందుకు ప్రయత్నించారు.దీంతో జనరేటర్ పూర్తిగా కాలి పోయింది.బ్యాంకు మేనేజర్ జగన్ నాయక్..సీనియర్ అసిస్టెంట్ రాజేష్ తో పాటు ఇతర సిబ్బంది కూడా మంటల నివారణకు కృషి చేశారు.అగ్నిప్రమాదం జరిగిన వెంట నే బ్యాంకు సిబ్బంది అప్రమత్తమై మంటలు ప్రధాన బ్యాంకు భవనం లోపలికి విస్తరించకుండా కట్టడి




చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.సమయానికి మంటలను అదుపులోకి తీసుకురావడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థాని కులు తెలిపారు.ఈ ప్రమాదంలో సుమారు మూడు లక్షల రూపాయలు నష్టం సంభవించినట్లు సమాచారం.ఈ ఘ టనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# ఆర్టీసీ బస్, యాష్ ట్యాంకర్ ఢీ

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

## ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు

## ప్రయాణికులు సురక్షితం

*జూలూరుపాడు, (ప్రభాతవార్త, జూన్ 9:*

మండల పరిధిలోని మాచినేనిపేట తండా గ్రామ పంచాయతీ జేత్యాతండా సమీపంలో తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్, యాష్ ట్యాంకర్ లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు కాగా, తృటిలో ఘోర ప్రమాదం తప్పినట్లయింది, ప్రమాదం జరిగిన సమయంలో ఆర్టీసీ





బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులు అందరూ సురక్షి తంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్ హైదరాబాదు వెళ్లి తిరిగి భద్రాచలం వైపు వెళ్తుంది. ఈ క్రమంలో



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన యాష్ ట్యాంకర్ లారీ పాల్వంచలోని ఓ ప్యాక్టరీలో సిమెంట్లో ఉపయోగించే యాష్(బూడిద) ను ట్యాంకర్లో లోడ్ చేసుకుని దిగుమతి చేసేందుకు కొత్తగూడెం వైపు నుంచి జగ్గయ్యపేట వెళ్తుంది. మండల పరిధిలోని జేత్యాతండా గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్, యాష్ ట్యాంకర్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇల్లందుకు చెందిన బస్ డ్రైవర్ సాంబశివరావు, జగ్గయ్యపేట మండలం దిమ్మలపాడు గ్రామానికి చెందిన యాష్ ట్యాంకర్ డ్రైవర్ కోటయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. కాగా ప్రయాణికులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు హుటాహుటిన చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. గాయపడిన ఇద్దరు డ్రైవర్లను చెందిన 108 వాహనంలో వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మహిళపై రాళ్లు కర్రలతో కర్కషంగా దాడి

## తీవ్రంగా గాయపడ్డ మహిళ

## తలకు చేతులకు బలమైన గాయాలు

*టేకులపల్లి, (ప్రభాతవార్త:*

టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయతి కొండగలబోడు గ్రామంలో భూతగాదాల నేపథ్యంలో పాత కక్షలతో ఒక మహిళపై కర్కశంగా దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే జరుపల రమి భర్త జరుపల రాంజి అనే మహిళపై జరుపుల హీరా లాల్ అతని భార్య కాంతమ్మ తన కొడుకు జస్వంత్ అను వ్యక్తులు కర్రలతో రాళ్లతో తల



పగలగొట్టి చేతులపై ఇష్టానుసారంగా మహిళను గాయపరిచారు తలకు బలమైన దెబ్బ తగిలి ఆ మహిళ హాస్పిటల్ లో సీరియస్ గా ఉన్నట్లు సమాచారం దీనిపై పోలీసు వారు సంప్రదించి దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వాపోతుంది

# నిరుద్యోగులకు ఐటిడిఎ ద్వారా ఉచిత శిక్షణ

*అశ్వారావుపేట రూరల్, జూన్ 9 (ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ (ఐటిడిఎ) భద్రాచలం ఒక గొప్ప అవకాశాన్ని కల్పించింది. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో 3 నుండి 4 నెలల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి వి రాహుల్ ఐఎఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట గిరిజన భవన్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్, టైలర్, కన్సైన్‌మెంట్ బుకింగ్ అసిస్టెంట్, బ్యూటీ థెరపీ తదితర కోర్సులపై శిక్షణ ఉంటుందని ఎంపికైన అభ్యర్థులకు శిక్షణా కాలంలో పూర్తిగా ఉచిత భోజనం, వసతి (హాస్టల్ సౌకర్యం), యూనిఫాం, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికేట్ కూడా ప్రదానం చేయబడుతుంది. ఆసక్తి, అర్హత కలిగిన గిరిజన అభ్యర్థులు (8వ తరగతి, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు) తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డ్, కులం సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, స్టడీ సర్టిఫికెట్లతో మండల ప్రజా పరిషత్ కార్యాలయం అశ్వారావుపేటలో ఈనెల 11వ తేదీన హాజరు కావాలని పూర్తి సమాచారం కొరకు 9113888046 ఫోన్ నెంబరును సంప్రదించాలని

# నీనున్నా ... అధైర్యపడకండి

- కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా..
- పార్టీ శ్రేణులకు పొదెం వీరయ్య బరోసా..
- అధ్యక్ష మార్పు సాధ్యమా..?
- పొదెం పర్యటనపై మరో వర్గం నేతల ఆరా..

**చర్ల, జూన్09 ( ప్రభాతవార్త ):**





కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మీకు అన్నివేళలా నీను అండగా ఉంటానని పార్టీ శ్రేణులకు మాజీ ఎంఎల్ ఏ అటవిశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య బరోసా కల్పించారు. మంగళవారం చర్ల మండల పర్యటనకు వచ్చిన ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిచర్ల వీరకుమార్ నివాసం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవులు ఉన్నా లేకున్న పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడవద్దని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఒకేరోజు వేర్వేరు కార్యక్రమాలలో పాల్గొనడానికి పొదెం వీరయ్య ఎంఎల్ ఏ వెంకట్రావు చర్లకు రావడంతో కొంత చర్చంశనీయం అయ్యింది. ప్రస్తుతం నియోజకవర్గంలోని చర్ల మండల కాంగ్రెస్ లో పొదెం వర్సెస్ తెల్లం వర్గాల మధ్య ఆదిపత్యపోరు తారాస్ధాయికి చేరింది. ప్రధానంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక విషయంలో ఏర్పడిన అభిప్రాయభేదాలు వర్గపోరుకు దారితీసింది. అప్పటి నుండి రెండువర్గాలుగా విడిపోయిన నాయకులు పెద్దగా కలిసిన దాఖలాలులేవు. ఇదే సమయంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు ఎంపిక విషయంలో మరోమారు ఏర్పడిన అభిప్రాయ విభేదాలు మరింత ముదిరాయి. అద్యక్షుడి ఎంపిక విషయంలో పార్టీలో ఏకాభిప్రాయం లేకుండా ముఖ్య నాయకులను సంప్రదించకుండా ఒకే వర్గానికి చెందిన నాయకులు తీసుకున్న ఏకపక్ష నిర్ణయం నాయకుల వ్యవహారశైలి పట్ల పొదెం వర్గం ఆక్షేపించారు. ఎప్పటి నుండో పార్టీనే నమ్ముకున్న నాయకుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా ఎంఎల్ ఏ ఏకపక్ష నిర్ణయం ఎలా తీసుకుంటారని పార్టీలోని కొందరి నాయకుల చెప్పుడు మాటలు వినే పదవి కట్టబెట్టారని విమర్శలు గుప్పించారు. పార్టీ పదవిని ఆశించి బంగపడ్డ సుందరి సురేష్ మేడిచర్ల వీరకుమార్ మరికొంత మంది నాయకులు పొదెం వీరయ్య ద్వారా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. తాతల దగ్గర నుండి పార్టీనే అంటిపెట్టుకొని ఉన్న సుందరి సురేష్ మండల అద్యక్ష పదవి ఇవ్వాలని పొదెం వర్గం నేతలు గట్టిగా పట్టుబడుతున్నారు. త్వరలోనే అద్యక్షుడి మార్పు ఉంటుందని పొదెం వర్గ నాయకులు బావిస్తుండగా మండల అద్యక్షుడుని ఎంపిక విషయంలో స్ధానిక పార్టీ నాయకుల సూచనల మేరకు ఎంఎల్ ఏ జిల్లా కాంగ్రెస్ అద్యక్షుల సిఫార్సుతో పార్టీ అధిష్టానం విజయ్ కుమార్ నాయుడు ఎంపిక జరిగిందని అద్యక్షుడి మార్పు ఉండదని ఎంఎల్ ఏ వర్గం నాయకుకు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**- అధ్యక్ష మార్పు సాధ్యమా..?**

మండల కాంగ్రెస్ అద్యక్షుడి ఎంపిక విషయంలో స్ధానిక కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు పార్టీలోని ముఖ్యనాయకుల అభిప్రాయాలు తీసుకోకుండా తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతో మండల కాంగ్రెస్ రెండుగా విడిపోయి ఎవరికివారే వ్యవహరిస్తున్నారు. అద్యక్షుడి ఎంపిక విషయంలో స్ధానిక ఎంఎల్ ఏ సిఫార్సుకు ప్రాధాన్యత ఉంటుంది. ఈ క్రమంలో ఎంఎల్ ఏ వర్గంగా బావిస్తున్న నాయకులు పిసిసి సభ్యుడు తమకు అనుకూలమైన విజయ్ కుమార్ నాయుడుకి పదవి ఇప్పించుకోవడంలో సఫలీకృతం అయ్యారు. అద్యక్షుడి ఎంపిక విషయంలో జరిగిన ఏకపక్ష నిర్ణయంపై పార్టీలోని మరికొంత మంది సీనియర్ నాయకులు విషయాన్ని ఎంఎల్ ఏ పొదెం దృష్టికి తీసుకెళ్లారు. ఎప్పటి నుండో పార్టీనే నమ్ముకొని ఉన్న సుందరి సురేష్ కు పదవి ఇవ్వాలని ఇరువురి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఎంఎల్ ఏ సురేష్ అద్యక్ష పదవి ఇవ్వాలని పిసిసి అద్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి మరో లేఖ రాసారు. దీంతో వివాదం రక్తికట్టించింది. ఆ లెటర్ ను అస్రంగా మలుచుకొని హస్తినలో తిష్టవేసి రాజకీయం చేసారు. రెండుమూడు రోజుల్లో నాయకత్వ మార్పడి జరుగుతుందని ఈ మేరకు అధిష్టానం హామీ ఇచ్చిందని పొదెం వర్గ నాయకులు వెళ్లడించారు. దీంతో అప్రమత్తం అయిన ఎంఎల్ ఏ వర్గ నాయకులు మరో లెటర్ ఎలా ఇస్తారని ఎంఎల్ ఏతో అధిష్టానంతో మాట్లాడించినట్లు తెలిసింది. హస్తిన బాట వీడి 15 రోజులైనా అద్యక్ష మార్పడి జరగకపోవడంతో పొదెం వర్గ నాయకులు కొంత ఢీలా పడినట్లు తెలిసింది. ఈ క్రమంలో పొదెం వీరయ్య చర్ల మండల పర్యటనకు వచ్చి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను కలిసి నీనున్నా అని బరోసా కల్పించి వారికి మనోధైర్యం నింపారు. కాగా ప్రస్తుత మండల అద్యక్షుడు, పదవి ఆశించే మరో నాయకుడు ఇరువురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే.. ఇరువురి మద్య పదవిపోరుతో సామాజివర్గంలో అంతర్గత విభేదాలకు దారితీస్తాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అద్యక్షుడి మార్పు ఉంటుందో లేదో అధిష్టాన నిర్ణయంపై అధారపడిఉంది. ఏం జరుగుతుందో అన్న ఆందోళన కాంగ్రెస్ పార్టీ కేడర్లో నెలకొంది.




# భద్రాచలం దేవస్థాన ఉద్యోగాల అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ గడువు పొడిగింపు

- ఈ నెల 10, 11 తేదీల్లో భద్రాచలంలో వెరిఫికేషన్
- 12న హైదరాబాద్‌లో ప్రత్యేక అవకాశం
- 13న తుల్జా భవన్ ధర్మశాలలో రాత, మౌఖిక పరీక్షలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ గడువును మరో రెండు రోజులు పొడిగించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ) కె. దామోదర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 7 నుండి 9వ తేదీతో వెరిఫికేషన్ గడువు ముగిసింది. అయితే, ఇంకా సర్టిఫికెట్లు వెరిఫై చేయించుకోని వారి కోసం ఈ నెల 10, 11 తేదీల్లో (బుధ, గురువారాలు) ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు భద్రాచలంలోని దేవస్థాన కార్యాలయం (తానీషా కళ్యాణ మండపం) లో ప్రత్యేకంగా వెరిఫికేషన్ నిర్వహిస్తారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలు (జనన, స్థానికత, కుల, విద్యార్హత సర్టిఫికెట్లు) మరియు 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాల్సి ఉంటుంది. ఇక్కడ పత్రాల పరిశీలన పూర్తి చేసుకుని అర్హత సాధించిన వారికి పరీక్షల కొరకు హాల్ టికెట్లు జారీ చేస్తారు. దేవస్థానంలో జరిగిన వెరిఫికేషన్‌కు రాలేకపోయిన అభ్యర్థుల కోసం జూన్ 12న (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్, కాచీగూడ, బర్కత్‌పురలోని తుల్జా భవన్ ధర్మశాల పరీక్షా కేంద్రం వద్ద నేరుగా హాజరై సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకుని హాల్ టికెట్లు పొందవచ్చని ఈఓ తెలిపారు. అర్హులైన అభ్యర్థులందరికీ జూన్ 13 (శనివారం) హైదరాబాద్, కాచీగూడ, బర్కత్‌పురలోని తుల్జా భవన్ ధర్మశాల నందు రాత మరియు మౌఖిక (ఇంటర్వ్యూ) పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే వి. అరుణ్ కుమార్ (పర్యవేక్షకులు) 994 955 1039, ఎమ్. అనిల్ కుమార్ (గుమస్తా) 766 000 7680లను సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవస్థాన అధికారులు కోరారు.

# అండర్15 జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో విజేతల ఎంపిక

**భద్రాచలం టౌన్ నప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండారి ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలంలోని గ్రిప్ ఎంఎంఏ జిమ్‌లో అండర్ 15 జిల్లా స్థాయి బాలబాలికల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో కే.భావన, ఆర్.అక్షయ భవాని, ఎం.హాసిని విజేతలుగా నిలవగా, బాలుర విభాగంలో ఆర్.గణేష్, ఎం.గణేష్, ఏ.జోనాథన్, కే.సోహిత్, ఆర్.రేవంత్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 13, 14 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. పోటీల నిర్వహణలో బాక్సింగ్ కోచ్‌లు పఠాన్ యాకూబ్, ఎస్‌కే.అర్షద్ కీలక పాత్ర పోషించారు. చీఫ్ ప్యాట్రన్ ఎర్ర కామేష్ విజేతలను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.



# అగ్ని బాధిత కుటుంబానికి పొదెం వీరయ్య పరామర్శ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన సోయం సీతమ్మ ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమై నష్టం వాటిల్లిన విషయం తెలిసిందేఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ..చైర్మన్ భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య మంగళవారం ముసలిమడుగు గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను ప రా మ ర్శిం చా రు అగ్నిప్రమాదం వల్ల ఎదురైన నష్టంపై ఆరా తీసి కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు తన వంతు ఆర్థిక సాయం అందజేశారుఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు బాధిత కుటుంబం త్వరగా సాధారణ పరిస్థితులకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ జిల్లా మీడియా కమ్యూనికేషన్స్ కన్వీనర్ కనుబుద్ది దేవా జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి సాంబశివరావు పర్ణశాల పంచాయతీ ఉపసర్పంచ్ వాగే శ్రీధర్ మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు కొల్లాపూడి వరుణ్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కారం నవీన్ వార్డ్ మెంబెర్స్ సవలం భద్రయ్య వెంకటరమణ అల్లేష్ కొమరం గజేంద్ర కొమరం భరత్ వాగే భరత్ విష్ణు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

- ఎంపికలో పారదర్శకత
- దళారులను నమ్మకండి
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు

**చర్ల, జూన్ 09 ( ప్రభాతవార్త ):**

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసారు. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఎవరైన దళారులు వస్తే వారి మాటలు నమ్మవద్దని ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని అన్నారు. ఇండ్ల ఎంపిక ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాల ఆధారంగానే జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష ్యం అని ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో వ్యవసాయ రంగంలో కార్పొరేట్ కంపెనీల ప్రవేశం అడ్డుకోవాలి

**రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు**

కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:

భారత దేశ వ్యవసాయ రంగంలో కి చొచ్చుకువస్తున్న కార్పొరేట్ కంపెనీల ప్రవేశం ను అడ్డుకునేందుకు రైతులు సంఘటిత శక్తి గా ముందుకు రావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్ లోని మేకల ధనలక్ష్మి ్మ హాల్ లో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా శిక్షణా తరగతుల్లో మంగళవారం సుదర్శన్ రావు ముఖ్య అతిథిగా హాజరై భారత దేశ రై తు ఉద్యమ చరిత్ర పై మాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ రైతులు చేత బల వంతం గా నీలిమందు పంటలు సాగు చేయుచ్చుటకు వ్యతిరేకంగా బెంగాల్, బీహార్ రైతులు సత్యాగ్రహ పోరాటం, పంటల సాగు విరమణ లాంటి ఉద్యమాలు జరిగాయి అన్నారు.రైతులు తాము సాగు చేస్తున్న భూమి మీద హక్కు కోసం దేశం లో జరిగిన అనేక సమరశీల ఉద్యమాల్లో తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రైతాంగ పోరాటం అని అన్నారు.జాతీయోద్యమ కాలంలోనే ఈస్ట్ ఇండియా లాంటి కంపెనీలు కి వ్యతిరేకం గా పోరాడిన భారత దేశంలో వంద సంవత్సరాల తరువాత భారత ప్రభుత్వం విదేశీ, స్వదేశీ బహుళ జాతి కంపెనీలకు వ్య వసాయ రంగంలో కి ఆహ్వానం పలుకు తుంది అని అన్నారు.కార్పొరేట్ కంపెనీల ప్రవేశం రైతాంగం తోపాటు దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహర భద్రతకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు.కార్పొరేట్ కంపెనీల ప్రవేశం ను అడ్డుకునేందుకు రైతులు సం ఘటిత శక్తి గా ముందుకు రావాలని కోరారు.నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు పై ఒత్తిడి చేస్తుంది అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల్లో భాగంగా ప్రైవే టీకరణ వైపు అడుగులు వేస్తే ప్రజా తిరు గుబాటు తప్పదు అని హెచ్చరించారు.శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా రైతు సంఘం జిల్లా కోశాధికారి వాసిరెడ్డి ప్రసాద్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం,రైతు సంఘం సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, అంబటి శ్రీనివాస్ రెడ్డి, బాదావత్ శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు, ఎస్ కె మీరా,గోడవర్తి నాగేశ్వరరావు, బిక్కసాని గంగాధర్,రావుల రాజబాబు,గుద్దూరి ఉమ,బొంతు సమత,రాయల సత్యనారాయణ, సకినాల శ్రీనివాసరావు,అడపా ఉపేం దర్,మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.




# నేల ఆరోగ్యాన్ని పెంచే జీవన ఎరువులు..

**జీవ తెగుళ్ల నిరోధకాలు.**

**మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు.**

ఏన్కూరు,జూన్ 09, ప్రభాతవార్త :

సాధారణంగా సాగు భూములు కంటికి కనిపించని బ్యాక్టీరియా..పంగై..అల్గే..నులిపురుగులు..వానపాములు వం టి జీవరాశికి ఆవాసం కల్పిస్తాయి.ఈ జీవరాశి భూముల్లో వచ్చే సేంద్రియ వ్యర్థాలను కుళ్లించి ఎరువుగా మారుస్తా యి.వ్యర్థాలు కుళ్లేటప్పుడు విడుదలయ్యే సేంద్రియ ఆమ్లాలు..భూముల్లో మొక్కలకు అందుబాటు కాని పోషకాల ను అందేట్లు చేస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు తెలిపారు.ఉదాహరణకు సౌడు భూముల్లో భాస్వరము..జింకు..ఆమ్లా..భూముల్లో ప్రధాన పోషకాలతో పాటు కాల్షియం..మెగ్నీషియం..మొక్కలకు అం దుబాటు కావు.ఇలాంటి భూముల్లో మొక్కలకు పోషకాలు అందేట్లు సూక్ష్మ జీవులు సాయపడతాయి.అంతే కాకుం డా భూముల్లోని సూక్ష్మ జీవులు పంట మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలతో పాటు హార్మోనులు..ఎంజై ములు..కూడా అందేట్లు చేస్తాయి.ఈ రకంగా సూక్ష్మజీవులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా పని చేస్తాయి.భూమి ద్వారా పంటలను ఆశించి నష్టపరిచే కొన్ని తెగుళ్లను కూడా భూమిలో పెరిగే కొన్ని బాక్టీయాలు..పం గైలు నివారించి పంటలకు ఆరోగ్యనిస్తాయి .సాగులో నేడు రసాయన ఎరువులు గుళికల పురుగుమందులు..కలు పు మందులను విచ్చలవిడిగా వాడుతుం డడంతో భూమికి మేలు చేసే సూక్ష్మ జీవులు నశించి నేలలు నిర్జీవముగా మారుతాయి.ఈ పరిస్థితుల్లో భూములకు మేలు చేసే సూక్ష్మ జీ వులను శాస్త్రవేత్తలు గుర్తించి వాటిని ప్రయోగశాల లో వృద్ధి చేసి రైతులకు జీవన ఎరువులుగా మరియు జీవ తెగుళ్ల నాశినులుగా అందిస్తున్నారు.జీవన ఎరువులు న త్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందించే జీవన ఎరువులు రైజోబియం..ఆజోస్పిరిల్లం..ఆజటో బ్యాక్టరీ..భాస్వ రం..అందుబాటులోకి తెచ్చే జీవనఎరువులు పాస్ఫో బ్యాక్టీరియా(పిఎస్ బి)..వామ్.. పాస్ఫోపింగై..పొటాషియంను కరిగించే జీవన ఎరువులు జింకును కరిగించే జీవన ఎరువులు..మొక్కలు పెరుగుదలను పెంచేవి.రైజో బ్యాక్టీరియా మిశ్రమ సూక్ష్మ జీవుల సముదాయం..జీవ తెగుళ్ల నిరోధకాలు భూములు ద్వారా సంక్రమించే తెగుళ్ల..నివారణకు ట్రైకోడేర్మ వీరిడే..సూడో మోనాస్ ఫ్లోరో సెన్స్..పెసిలోమై సెస్ లీలా సినస్..నులిపురుగుల నివారణకు సూడో మో నాస్ ఫ్లోర్ సెన్స్..ట్రైకోడెర్మా హర్జియానం..పాసియోమైసస్ లైలాసీనస్..జీవన ఎరువులు..తెగుళ్ల నిరోధకాల విని యోగం..జీవ ఉత్పత్తులు పొడి మరియు ద్రవరూపంలో అందుబాటులో ఉన్నాయి.జీవ ఉత్పత్తులను విడివిడిగా వాడటం కంటే..కలిపి వాడటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి.ఉద్యాన పంటల్లో ఇవి మంచి ఫలితాలు ఇస్తు న్నాయి.ఒక ఎకరానికి భూమి ఎంత అవసరం? అజటో బ్యాక్టర్ లేదా ఆజో స్పిరిల్లము : ఒకటి నుంచి రెండు కిలోలు పాస్ఫో బ్యాక్టీరియా..లేదా వామ్ : ఒకటి నుంచి రెండు కిలోలు జింకు కరిగించే జీవన ఎరువు ఒకటి నుంచి రెండు కిలోలు ట్రైకో డెర్మా వీరిడే లేదా హరిజియానాం: ఒకటి నుంచి రెండు కిలోలు సూడోమోనాస్ ఫ్లో రోసెన్స్ : ఒకటి నుంచి రెండు కిలోలు అజెటో బ్యాక్టర్ లేదా ఆజో స్పిరిల్లము జీవ ఉత్పత్తులను 200..250 కిలోల బాగా మగ్గిన ప శువుల ఎరువు..పది కిలోల వేప పిండితో నీడలో బాగా కలపాలి.ఈ మిశ్రమంలో తగినంత తేమ ఉండే విధంగా నీ టిని చల్లుకోవాలి.మిశ్రమంలో తేమ అరకుండా గోనె సంచుతో కప్పాలి.నాలుగు నుంచి ఐదు రోజులకు ఒక్కసారి మిశ్రమాన్ని కలియ తిప్పుతూ గాలి ప్రసరణ బాగుండేటట్లు చేయాలి.తగినంత తేమ ఉండేటట్లు నీరు స్ప్రే చేసుకో వాలి.ఈ రకంగా 15 నుంచి 20 రోజులు నీడలోనే ఉంచితే మిశ్రమంలో సూక్ష్మ జీవులు బాగావృద్ధి చెందుతాయి.ఇలా తయారైన మిశ్రమాన్ని ఒకటి నుంచి రెండు టన్నుల పశువుల ఎరువు లేదా క్నాపోస్టు ఎరువులో బాగా కలుపు కొని ఒక ఎకరం పొలంలో చల్లుకోవడం గానీ..పాదులపై పరుచుకోవడం గాని చేయాలి.దీనివలన భూమిలో పంట లకు మేలు చేసే సూక్ష్మ జీవులు వృద్ధి చెంది పంటకు అవసరమైన పోషకాలను అందిస్తాయి.తెగులు రాకుండా కాపా డుతాయి.జీవ ఉత్పత్తులను కొనేటప్పుడు జాగ్రత్తలు..రైతులు జీవన ఎరువులు..జీవ తెగుళ్లు..నివారణులను స్థా నిక వ్యవసాయ..విశ్వవిద్యాలయాల కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పొందడం మంచిది.లేకుంటే పేరు ఉన్న నమ్మక మై న సంస్థలు లేదా కంపెనీల నుంచి పొందవచ్చు.జవాబు దారీతనము కలిగిన అందుబాటులో ఉండే సిబ్బంది కలిగి న కంపెనీలను ఎంచుకోవడం మంచిదని ఆయన అన్నారు.






# ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోండి

# ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్

కారేపల్లి జూన్ 9 ప్రభాతవార్త

గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా అందించే ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ అన్నారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూసమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల పరిధిలోగల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు రెండు నుండి ఐదు నెలల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. అన్నారు.ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువతి యువకులు ఇట్టి ఉచిత శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోగలరని ఐటీడీఏ. భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐ.ఏ.ఎస్. తెలిపినట్లు చెప్పారుశిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ శిక్షణ తగనంతరం సర్టిఫికెట్ అందజేస్తారన్నారు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

ITDA Bhadrachalam
Skill Development Trainings

Scan for Registration

# 50 శాతం రాయితీపై రైతులకు జీలుగు విత్తనాలు

**నేడు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**

**కార్యక్రమం ప్రారంభం కామేపల్లి ఏవో బి.తారా దేవి**

కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:



కామేపల్లి మండల పరిధిలోని రైతులకు ప్రభుత్వం 50 శాతం రాయితీపై సొసైటీ కార్యాలయాల్లో జీలుగు విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి మంగళవారం తెలిపారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.కామేపల్లి సొసైటీ కార్యాలయంలో జీలుగ 199.8 క్వింటాలు,జనములు 50 క్విం టాళ్లు,కొండాయిగూడెం సొసైటీ కార్యాలయంలో జీలుగ 49.8 క్వింటాలు, జనుములు 30 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జనుములు 40 కేజీల బ్యాగు రూపాయలలో రూ.3,110,జీలుగా 30 కేజీల బ్యాగు రూపాయలలో 2452.50 అని తెలిపారు.పచ్చిరొట్ట ఎరు వులు విత్తనాలు 50 శాతం రాయితీపై రైతులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు.పచ్చిరొట్ట ఎరువుల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.విత్తన మోతాదు 12 నుంచి 15 కిలోలు ఎకరానికి సరిపోతుందని,40 నుంచి 45 రోజుల దశలో రోటవేటర్ సహాయంతో భూమిలో కలియదున్నాలని,100 కిలోల సూపర్ కుళ్ళడానికి వేయాలని సూచించారు.సుమారుగా 30 నుంచి 35 కిలోల నత్రజని ఎకరానికి అందుతుందని,తుంగ గరిక వంటి కలుపు మొక్కలను అడ్డుకుంటుందని వివరించారు.భూమి కోతను చౌడును నివారిస్తుందని,జింగు మాంగనీస్ మొదలగు సూక్ష్మ ్మ పోషకాలను అందిస్తుందని తెలిపారు.రైతులు ఈ అవకాశమును వినియోగించుకోవాలని కోరారు.జ నుములు,జిలుగులు కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కా ర్డు జిరాక్స్ను మీ వ్యవసాయ విస్తరణ అ ధికారులకు ఇచ్చి ఆన్లైన్ కూపన్లు తీసుకొని ఆయా సొసైటీ కార్యాలయాలలో కొ నుగోలు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు.

# బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు జూన్ 9 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిసిసిబి బ్యాంకింగ్ సేవలను బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు మంగళవారం బ్యాంకు మేనేజర్ తాడిశెట్టి శోభన్ ఆధ్వర్యంలో నాబార్డు ఆర్థిక సహకారంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన (ఎఫ్ ఎల్ సి) పై రమేష్ కళాజాత బృందం ద్వారా నుక్కాడ్ నాటకం ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు గ్రామస్తులు బ్యాంకులో నూతన ఖాతాలు తెరిచి డబ్బు పొదుపు దాని ప్రాముఖ్యతపై దృష్టి సారించాలన్నారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై ) ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన( పి ఎం ఎస్ బి వై ) పథకాలలో సభ్యులుగా చేరి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు ప్రభుత్వ రంగ బ్యాంకులలో వడ్డీ శాతం అతి తక్కువ ఉంటుందని ప్రజల అవసరాలకు పంట రుణాలకు పిల్లల చదువులకు అతి తక్కువ వడ్డీతో ఈ బ్యాంకు ద్వారా రుణం పొందవచ్చని గ్రామస్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మణిరత్నం, పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి, పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, వార్డు సభ్యులు బొల్లు మురళి, బొమ్మన బోయిన స్వరూప, పిడుగు అనంతలక్ష్మి ్మ, బ్యాంకు సిబ్బంది రాపాక నవీన్, ఎడ్ల రమేష్, యువత ఎస్ కే అజీమ్, కారం ప్రశాంత్, శ్రీను యాకయ్య మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం: సర్పంచ్ మడకం విజయ

**ములకలపల్లి, జూన్ 9 (ప్రభాతవార్త):**



మండలంలోని రాచన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణం పూర్తయిన గృహాలకు మంగళవారం గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాత జిన్నెలగూడెం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను స్థానిక సర్పంచ్ మడకం విజయ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులను సర్పంచ్ శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష   ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక



సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన పక్కా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. రాచన్నగూడెం పంచాయతీ పరిధిలోని పాత జిన్నెలగూడెం నుంచి పాత మోటుగూడెం వరకు రూ.1.80 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు మంజూరైందని, త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు మంజూరుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో పాటు మండల నాయకులకు సర్పంచ్ మడకం విజయ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీవో రామారావు, ఎంపీఓ రమేష్ బాబు, హౌసింగ్ డీఈ, ఖలీల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వర ప్రసాద్ పీఆర్ఏఈ, శ్రీనివాసరావు స్థానిక పంచాయతీ కార్యదర్శి బిట్టా వెంకటేశ్వర్లు జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్, రాచన్నగూడెం ఉప సర్పంచ్ వగ్గెల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు పొతుగంటి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్, మాజీ సర్పంచ్ కొర్సా గణపతి, సోయం రాము, కీసరి రాము, కీసరి వీరభద్రం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యం...

### - పేటచెర్వు గ్రామసభలో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:**




ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం అవుతుందని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంగళవారం కొత్తగూడెం కార్పొరేషన్ 9వ డివిజన్ పేటచెర్వులో జరిగిన గ్రామసభలో కొత్వాల పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలను చేపడుతున్నదని, గ్రామా సభలు నిర్వహించి, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఎన్ఎఫ్బీఎస్, ఆసరా ఫించన్లు, ఒంటరి మహిళా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ, ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ చరపా శాంతా, వార్డు ఆఫీసర్లు సామినేని సందీప్, ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, రేనాటి శ్రీనివాసరావు, దారా చిరంజీవి, చరపా పాపారావు, పాకనాటి మధు, వర్స వసంత, పరిమి అచ్యుత్, ముగితి ప్రభాకర్, పలువురు అంగన్వాడీ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటికి గాయమైన యువకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**ములకలపల్లి, జూన్ 9 (ప్రభాతవార్త):** ములకలపల్లి మండల పరిధిలోని సుబ్బనపల్లి గ్రామానికి చెందిన ఫైర్ ఎస్సై సోంపల్లి శ్రీనివాసరావు కుమారుడు సోంపల్లి ప్రశాంత్ ప్రమాదవశాత్తు కంటికి గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో అశ్వారావుపేట, బూర్గంపహాడ్ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు ప్రశాంత్‌ను కలిసి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రశాంత్ త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షి   స్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనారోగ్యం



లేదా ప్రమాదం సంభవించిన సమయంలో కుటుంబ సభ్యులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని సూచించిన తాటి వెంకటేశ్వర్లు, అవసరమైతే తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాసరావు, ప్రముఖ నాయకులు చెల్లా మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ఆధ్వర్యంలో సన్మానం..

**కొత్తగూడెం టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:**

అఖిల భారత పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్ 202627 పోటీలలో పవర్ లిఫ్టింగ్ 59 కేజీల విభాగంలో మొత్తం 400 కేజీల బరువు ఎత్తి వంశీ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రకాశం స్టేడియంలో అథ్లెటిక్స్ క్రీడాకారులు శాలువాతో సత్కరించి అభినందించారు. హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లోని మధుబన్ పోలీస్ అకాడమీలో నిర్వహించిన 3వ అఖిల భారత పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలలో వంశీ ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కోచ్ మల్లికార్జున్ రావు, సుష్మ భాయ్ మాట్లాడుతూ వంశీ సాధించిన విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్



క్రీడాకారులు పాల్గొని వంశీకి శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి యువత క్రీడల పట్ల మక్కువ చూపాలి...

### - అప్పుడే చెడు వ్యసనాలు దూరం అవుతాయి

### - 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**పాల్వంచ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త:**

నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి, మక్కువ చూపి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాస కాలనీలోని జిల్లా క్రీడా మైదానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి సమ్మర్ కోచింగ్ క్యాంపును మంగళవారం కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ... క్రీడాకారులు కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, కఠోర శిక్షణతో జాతీయ స్థాయి గుర్తింపు లభించేలా సాధన చేయాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇస్తున్న కోచ్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి, పాల్వంచ సీఐ సతీష్ కుమార్, జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి మహేందర్, ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆరేం ప్రశాంత్, సమ్మర్ కోచింగ్ కోచ్ లు అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, టెన్నిస్ కోచ్ డేనియల్, రాంబాబు, కబీర్, తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికకు అండగా నిలిచిన తుపాకుల యలగొండ స్వామి

### - బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం

### - న్యాయం కోసం అధికారులతో చర్చలు

**ముదిగొండ ప్రభాతవార్త :** మైనర్ బాలికపై జరిగిన హత్యాయత్న ఘటనపై వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు రజక సంఘ రాష్ట్ర నాయకులు తుపాకుల యలగొండ స్వామి. ఘటన గురించి తెలుసుకున్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి కేసు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు నిందితుడిపై పోక్సో చట్టం కింద



కేసుతో పాటు హత్యాయత్నం (అటెంప్ట్ టు మర్డర్) కేసు నమోదు చేసినట్లు యలగొండ స్వామికి తెలిపారు. అనంతరం బాధిత బాలికను పరామర్శించిన ఆయన, మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్‌కు తరలించే అంశంపై చైల్డ్ వెల్ఫేర్ అధికారులతో పాటు ఇతర ప్రభుత్వ అధికారులతో చర్చించారు. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను గుర్తించి తనవంతు సహాయంగా రూ.20 వేల ఆర్థిక సహకారాన్ని అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రజక సంఘ జిల్లా నాయకులు కణతాల నరసింహారావు, వట్టికోట దర్గయ్య, తంగెళ్లపల్లి శ్రీనివాస్, గోనెల శివప్రసాద్, బాతారాజు కనకయ్య, పగిడిపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బాధిత బాలికకు అండగా నిలుస్తూ, న్యాయం కోసం అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు రావడంపై స్థానికులు తుపాకుల యలగొండ స్వామిని అభినందించారు.

# ఈ రోడ్డు దుస్థితి ఇలాగే ఉంటుందా!?
## నెలల తరబడిగా పట్టింపే లేదు

**గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త**

బిటి మొత్తం లేచి పోయి రోడ్డంతా గోతులమయంగా మారిన పట్టించుకోని దుస్థితి ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. నెలల తరబడిగా రోడ్డు ధ్వంసమై ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నా దానిని పునరుద్ధరించి అసౌకర్యాన్ని తొలిగించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు





తీసుకోకపోవడం ఇబ్బందికరంగా మారింది. గూడూరు-కేసముద్రం ప్రధాన రహదారిపై బొల్లేపల్లి సమీపంలోని జిసిసి పెట్రోల్‌బంక్ వద్ద బిటి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. బిటి లేచిపోయి కంకర తేలి వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. అక్కడ రోడ్డుపై రెండు చోట్ల ఇదే పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ మరమ్మతులు చేపట్టే దిశగా అధికారులు ప్రయత్నం చకపోవడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ మార్గంలో తిరిగే అనేక వాహనాలతో పాటు భారీ లోడ్‌తో వెళ్లే లారీలు కూడా ఉండడంతో ఇక్కడ రోడ్డు రోజురోజుకు మరింత ధ్వంసమవుతున్నది. మరమ్మతులు చేపట్టడంలో ఆర్‌అండ్‌బి శాఖ వారు జాప్యం చేసిన ఒక సందర్భంలో పోలీసులు రోడ్డు ధ్వంసమైన చోట క్రషర్ మిక్స్‌పోయించి చదను చేయించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే మళ్లీ అక్కడ రోడ్డు ధ్వంసం కాగా కొన్ని నెలల తర్వాత ఆర్‌అండ్‌బి అధికారులు తాత్కాలికంగా బిటి ప్యాచ్ వర్క్ చేయించారు. అదికూడా కొద్ది రోజులే పని చేయగా మళ్లీ ఇప్పుడు రోడ్డు అక్కడ రెండు చోట్ల ధ్వంసమై కొన్ని నెలలుగా ఈ మార్గంలో వెళ్లే వివిధ వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డు ధ్వంసమైన చోట మరమ్మతుల పనులు చేయించి వాహనదారుల ఇబ్బందులు తొలిగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అటవీ సంరక్షణకు సహకరించాలి

**గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త**

అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు సర్పంచ్‌లు, పంచాయతీల పాలకవర్గాలు సహకరించాలని గూడూరు అటవీ క్షేత్రాధికారి జి ప్రసాదరావు విజ్ఞప్తి చేసారు. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అడవుల ప్రాముఖ్యత-అటవీ చట్టాలపై అవగాహన గురించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవులు, అటవీ జంతువులు అంతరించిపోవడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని, ఫలితంగా రాబోయే తరాలకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. అలాంటి విపత్తుల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా పచ్చదనాన్ని పెంచుకునేందుకు కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ చట్టాలను ఉల్లంఘించి పోడు సాగు పేరుతో అడవుల నరికివేతకు పాల్పడినా, అటవీ జంతువులను వేటాడినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సమావేశంలో ఎంపిడిఓ సత్యనారాయణ, గూడూరు సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, డిఆర్ఓ రమేష్, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా బస్‌షెల్టర్

**గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త**

ప్రయాణీకుల కోసం నిర్మించిన బస్‌షెల్టర్ నిరుపయోగంగా ఉంటున్న పరిస్థితి మండలంలోని తీగలవేణి గ్రామంలో నెలకొని ఉంది. గూడూరు-కేసముద్రం మార్గంలో ఉన్న తీగలవేణి గ్రామం వద్ద గతంలో



బస్సులు నడిచిన రోజుల్లో గ్రామం నుండి బస్సుకోసం లేదా ఇతర ప్రయాణ సాధనాల కోసం వేచి ఉండే ప్రయాణీకుల సౌకర్యం కొరకు కొన్ని సంవత్సరాల క్రితం తీగలవేణి ప్రధాన రహదారిపై బస్‌షెల్టర్ నిర్మించారు. అదికూడా తీగలవేణి శివారులో గ్రానైట్ క్వారీ నిర్వహిస్తున్న మిడ్‌వెస్ట్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ఆ బస్‌షెల్టర్ నిర్మించారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాల పాటు ఈ మార్గంలో ఆర్టీసి బస్సులు నడవకపోవడంతో బస్‌షెల్టర్‌ను ఉపయోగించే వారు లేకుండా పోయారు. దీంతో చుట్టుపక్కలవారికి అది స్టోర్‌రూంగా మారిపోయింది. ప్రస్తుతం కొన్ని రోజులుగా మళ్లీ ఆర్టీసి బస్సు సేవలను ఈ మార్గంలో పునరుద్ధరించిన క్రమంలో బస్‌షెల్టర్‌ను ఉపయోగించే అవసరం ఏర్పడింది. ప్రధానంగా వచ్చేది వర్షాకాలం కావడంతో బస్‌షెల్టర్ అవసరం తప్పనిసరి కానుంది. అయితే దానిని శుభ్రం చేసి ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా ఎవరు చర్యలు తీసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయాన్ని 'ప్రభాతవార్త' స్థానిక సర్పంచ్ దారావత్ రాజు దృష్టికి తీసుకుపోగా బస్‌షెల్టర్ ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా తయారు చేస్తామని తెలిపారు. షెల్టర్ మొత్తం శుభ్రం చేయించి పెయింటింగ్ కూడా వేయిస్తామని తెలిపారు.

# నేడు వాహనాల బహిరంగ వేలం

**గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త**

ఈనెల 10న గూడూరు ఎక్సైజ్ స్టేషన్ వద్ద గతంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. నల్లబెల్లం, నాటుసారా రవాణా కేసులలో పట్టుబడి సీజ్ చేసి ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ఉంచిన 2 ఆటోలు, 40 ద్విచక్రవాహనాల విక్రయం కొరకు ఈ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వారు వాహనాల ధరలో సగం మొత్తాన్ని ఇఎండిగా అదేరోజు ఉదయం 10 గంటల వరకు చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

# ఆదివాసుల ఆత్మగౌరవ ప్రతీక బిర్స ముండా

**కొత్తగూడ, జూన్ 9, ప్రభాతవార్త**

పోరాట యోధుడు బిర్స ముండా 126 వ వర్ధంతిని మండల కేంద్రం లో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్ కుమార్ అధ్యక్షన ఆదివాసీలు పాల్గొని బిర్స ముండా ముండా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిర్స ముండా భారతీయ ఆదివాసీల ఆత్మగౌరవానికి చిహ్నమని, అడవులను భూములను లాగేసుకుంటున్న బ్రిటిష్ వలస పాలకులకు భూస్వామ దోపిడికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, స్థానిక జమీందారులు ఆదివాసుల భూములను ఆక్రమించి వారిని వెట్టిచాకిరికి గురి చేయడాన్ని బిర్స ముండా తీవ్రంగా వ్యతిరేకించాడని ముండా రాజ్ స్థాపన లక్ష్యంగా ఆయన భారీ ఉద్యమాన్ని నడిపించారని సాంస్కృతిక పునర్జీవనం ఆదివాసి సమాజంలో ఉన్న నమ్మకాలను పోగొట్టి వారిని చేతన పరచడానికి బిరుసముండా ఎంతో కృషి చేశారన్నారు. ఆదివాసి హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన బిర్స ముండా ను నేటికీ ఆదివాసులు ధర్తి అబ్బా అని భక్తి తో పిలుస్తారన్నారు. కార్యక్రమం లో వజ్జ సారయ్య, బుర్క మల్లయ్య, వట్టం శ్రీను బాబు సర్పంచ్, మల్లెల రణధీర్ మాజీ సర్పంచ్, జోగ సంపత్, పెనక ప్రభాకర్ టీచర్, ఏంపల్లి సమ్మయ్య టీచర్, జక్కుల నర్సయ్య, తుర్స కృష్ణ, బచ్చల బాలయ్య పాల్గొన్నారు.






# ఘనంగా బిర్సా ముండ వర్ధంతి

**గంగారం, జూన్ 9, ప్రభాతవార్త**

ఆదివాసి హక్కులకై, సంస్కృతి సంప్రదాయాల రక్షణకై బ్రిటిష్ వారితో



సాయిదా పోరాటం చేసిన ఆదివాసి పోరాట వీరుడు బిర్సాముండా 126వ వర్ధంతి కార్యక్రమాన్ని గంగారం మండలం మడగూడెం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం మాట్లాడుతూ ఆదివాసులు పై జరుగుతున్న భూస్వామ్య దోపిడి, మతమార్పిడి లకి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం సాగించిన వీరుడు బిర్స ముండా అటవీపై పూర్తి హక్కు ఆదివాసుల దేనని తెగించి పోరాడాడన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఈసం సురేష్, యాప కృష్ణ, మోకాళ్ళ సత్యం, యాప శ్రీరాములు, సువర్ణపాక రాహుల్, యాప సందయ్య దనసరి గణేష్ రావు, యాప కార్తీక్, గొగ్గల రాజేష్ పాల్గొన్నారు.

# తుడుందెబ్బ సమావేశంకు తరలి రావాలి

**కొత్తగూడ, జూన్ 9, ప్రభాత వార్త**



ఈనెల 14న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తుడుందెబ్బ జాతీయ, రాష్ట్ర కమిటీల సమావేశానికి జాతీయ, రాష్ట్ర కమిటీ ల బాధ్యులు, జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి కోరారు. ఈ సమావేశంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ ల పట్ల అనుసరిస్తున్న ద్వంద విధానాలు, రాష్ట్రము లోని ఆదివాసులకు అందించాల్సిన గిర్జన సంక్షేమం, ఐటీడీఏ ల నిర్వీర్యం, ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్య, అడవి బిడ్డలకు జరుగుతున్న రిజర్వేషన్ ల దోపిడీ పట్ల పోరాటాలు నిర్మించడం కోసం తుడుందెబ్బ అనుబంధ సంఘాలైన ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ మహిళా సంఘాల నిర్మాణాల తో పాటు తుడుందెబ్బ భవిషత్ ఉద్యమ కార్యాచర్ల పై చర్చ ఉంటుందని, ఈ సమావేశం కు నాయకత్వం విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# లైసెన్స్ లేకుండా విత్తనాలు విక్రయించవద్దు

**కొత్తగూడ, జూన్ 9 ప్రభాతవార్త**

సీడ్స్ డీలర్లతో అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ ని ర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ విత్తన లైసెన్సు లేకుండా విక్రయాలు జరపోదు అని తెలిపారు. ప్రతి డీలర్ తమ విక్రయ కేంద్రంలో లైసెన్స్ ను ప్రదర్శించాలని, బ్లాక్ బోర్డు, బిరిజిస్టర్, బిల్ బుక్కులను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. రైతులకు విత్తనాలు విక్రయించేటప్పుడు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అన్ని వివరాలతో కూడిన రశీదు తప్పకుండా ఇవ్వాలని, ఎమ్మార్పీ మించి అమ్మకూడదు అనిఅక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.



# విజయవంతంగా ముగిసిన సమ్మర్ క్యాంప్

**ఖమ్మం అర్బన్, జూన్ 9(ప్రభాతవార్త):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లమడుగులో డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ అథ్లెటిక్స్ క్యాంపు విజయవంతం గా ముగిసింది. గత ఏప్రిల్ 24 నుండి నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఫుట్బాల్,కబడ్డీ జూన్ 9 మంగళవారం తో ముగిసిందని క్యాంప్ ఇంచార్జెస్ బియ్యని కృష్ణయ్య ,చిలువేరు పూజిత ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ ముగింపు కార్యక్రమంలో సాంబమూర్తి ప్రధానోపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...గత 45 రోజులుగా ఫుట్బాల్ మరియు కబడ్డీ క్రీడల్లో శిక్షణ పొందిన మీరు రానున్న కాలంలో జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని చదువులో ముందుండాలని అలాగే సెలవుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చిన కృష్ణయ్య పూజితలను ప్రత్యేకంగా అభినందించారు.








# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

**- ప్రగతిశీల యువజన సంఘం నాయకుల డిమాండ్**




**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,జూన్ 09 :** ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ ప్రాంతంలో12 ఏళ్ల మైనర్ బాలికపై ఓ ప్రబుద్ధుడు అత్యాచారం చేసి బిల్డింగ్ పైనుంచి తోసివేసిన ఘటన సభ్య సమాజం తలవంచుకుండే విధంగా ఉన్నదని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జె భరత్ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక రామ నర్సరీ విజ్ఞాన కేంద్రంలో పి వై ఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో భరత్ మాట్లాడుతూఈనెల ఆరో తారీఖున జరిగిన ఘటన రెండు రోజుల తర్వాత వెలుగులోకి రావడం జరిగిందని ఇట్టి సంఘటనపై తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు కలగజేసుకుని సమగ్ర విచారణ చేయాలని వారు కోరారు .బాలికలు మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వారి సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి సంఘటనలు సమాజానికి మాయని మచ్చ లాంటివని వారు అన్నారు .నిందితులను అధికార పార్టీ చెందిన మాజీ కార్పొరేటర్లు కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు వార్తలొస్తున్న నేపథ్యంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగ కుండా పోలీస్ అధికారులు దీనిపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాలికకు మెరుగైన వైద్యం ప్రభుత్వ ఖర్చులతో అందించాలని వారు డిమాండ్ చేశారు .నిందితుపై పోక్స్ కేసు పెట్టి కఠినంగా శిక్షి ంచాలని భవిష్యత్తు ఇలాంటి జరగకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వారు కోరినారు ఈ సమావేశంలో పివిఎల్ ఖమ్మం జిల్లా నాయకులు మామిడాల వెంకటేశ్వర్లు మక్క రవీందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**- ఖమ్మం బాలికపై అత్యంత దారుణ లైంగిక దాడి ఘటనను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుంది**

**- నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి**

**- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి**

**- సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త జూన్ 9:** ఖమ్మం నగరంలో 12 సంవత్సరాల బాలికపై జరిగిన అత్యంత అమానుషమైన లైంగిక దాడి ఘటనను సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాధిత బాలికను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, ఆధారాలు లేకుండా చేయాలనే దురుద్దేశంతో నాలుగు అంతస్తుల భవనం పైనుంచి కిందకు తోసివేయడం సభ్య సమాజం తలదించుకునే అత్యంత ఘోరమైన నేరమని అన్నారు. మహిళలు, బాలికలపై రోజురోజుకు పెరుగుతున్న లైంగిక దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, చట్టాల పట్ల నేరస్తులకు భయం లేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత విషయంలో మాటలకే పరిమితం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత బాలికకు మెరుగైన వైద్య చికిత్సను పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో అందించడంతో పాటు, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ బాలికలపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నేరస్తులపై ఉదాహరణాత్మక శిక్షలు అమలు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి సీపీఎం సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని, న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, నగర నాయకులు పత్తిపాక నాగ సులోచన, భాగం అజిత, కూచిపూడి నరేష్, బీబీ ,కుమారి, సుజిత, పావని, అమీనా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇంటర్వ్యూలు లేవు

**- అర్బన్ ఎంఈఓ శైలజ ప్రకటన**

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 9, ప్రభాతవార్త:** ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానించబడిన విషయం తెలిసిందే. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, నివాస హ్యాబిటేషన్ ఇతర అర్హతలను పరిశీలించి మెరిట్ జాబితా రూపొందించబడుతుంది,ఈ సందర్భంగా అభ్యర్థులకు జూన్ 10వ తేదీన ఎటువంటి ఇంటర్వ్యూలు నిర్వహించడం లేదని ఖమ్మం అర్బన్ ఎంఈఓ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తులు , అర్హతల ఆధారంగా మాత్రమే మెరిట్ ప్రకారం ఎంపిక చేపట్టబడుతుందని,మెరిట్ జాబితాలో ఎంపికైన అభ్యర్థులను మాత్రమే 1:3 లేదా 1:4 నిష్పత్తిలో తదుపరి ధ్రువపత్రాల పరిశీలన ఇతర అవసరమైన ప్రక్రియల కోసం సమాచారమిచ్చి పిలవడం జరుగుతుందని తెలిపారు.నేడు జూన్ 10వ తేదీన ఇంటర్వ్యూలు జరుగుతాయని భావించి ఎవరూ మండల విద్యాధికారి కార్యాలయం (ఎంఈఓ ఆఫీస్), ఖమ్మం అర్బన్ కు రావలసిన అవసరం లేదని వెల్లడించారు. ఎంపికకు సంబంధించిన తదుపరి సమాచారం అధికారికంగా తెలియజేయబడుతుంది. అభ్యర్థులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించవలసిందిగా తెలిపారు.

# నిందితుడిని కఠినంగా శిక్షించాలి...

**- 12 ఏళ్ల బాలిక అత్యాచారం ఘటనపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీచైర్మన్ ఎస్ కే అబ్బాస్ బేగ్ విచారకరం..**



**ఖమ్మం టౌన్, జూన్ 08,ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపైబి జరిగిన అత్యాచారం ఘటనపై. వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు చైతన్య వంతమైన సమాజం ఉన్న ఖమ్మంలో జరగడం బాధాకరమని ఆయన అన్నారు. బాధిత బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని తెలిపారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసి ఆదుకోవాలని, ఇంకా ఎవరైనా చేయాలంటే భయం రావాలా మహిళలకి రక్షణ ఇవ్వాలా రాను రాను సమాజం మరి చాలా ఖరాబ్ అయితది నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రత ప్రభుత్వం కర్తవ్యంగా ఉండాలని సూచించారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి

**- ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి**

**- ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించండి**

**- చిమ్మపూడి చెందిన సీపీఐ మండల కమిటీ సభ్యుడు గుండ్ల అశోక్**

**రఘునాథపాలెం ప్రభాతవార్త జూన్ 9:**




స్థానిక మండల చిమ్మపూడి చెందిన సీపీఐ మండల కమిటీ సభ్యుడు గుండ్ల అశోక్ ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నేటి రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు ప్రైవేటు పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలోనే ముందుగానే గ్రామాల్లోకి వెళ్లి ఇది అతనిగా భావించి ప్రైవేట్ యాజమాన్య సంస్థలు పిల్లలను తమ పాఠశాలలో చేర్పించండి అని ముందుగానే విస్తృత ప్రచారం చేస్తున్నారని అశోక్ అన్నారు దీనిని బట్టి చూస్తే ప్రభుత్వం విద్యాశాఖ వైపు ఇలాంటి తీరు వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవాలన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో చదువుకునే పరిస్థితి నుంచి చదువుకొని పరిస్థితికి వచ్చామని ఈ విద్యా వ్యాపారం చేస్తున్నటువంటి గుర్తింపు లేని అనుమతులు లేనటువంటి పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని అధిక వసూళ్లకు పాల్పడుతున్నటువంటి ప్రైవేట్ యాజమాన్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రఘునాథపాలెం మండలం లోని ఉన్న అన్ని పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు..

## మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్




**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 09:**

జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మంగళవారం మణుగూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, అదనపు గదుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, ల్యాబ్ ఏర్పాటు, క్రీడాస్థలం, డ్యూయల్ డెస్క్ బల్లల అవసరాలపై ప్రిన్సిపాల్ నాగప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. బీటీపీఎస్ సంస్థ రూ. 1.45 కోట్లతో ల్యాబ్ మెటీరియల్ అందిస్తున్నందున, దానికి అనుగుణంగా ల్యాబ్ నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ వసతులపై పూర్తిస్థాయి పరిశీలన చేసి, నివేదికలను ఐటీడీఏ కార్యాలయానికి సమర్పించాలని ఏఈ ప్రసాద్‌ను ఏపీఓ ఆదేశించారు. అనంతరం ఆయన సాంబాయిగూడెంలోని చేపల చెరువు కోఆపరేటివ్ సొసైటీని తనిఖీ చేసి, రికార్డులను సక్రమంగా నిర్వహించి లాభాలు గడించాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఎఫ్‌డీసీ ఉదయ్ కుమార్, ఆర్ఐ రాధాగోపి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో రోడ్డు విస్తరణ - సెంట్రల్ లైట్ పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 09:**

మణుగూరులో రోడ్డు విస్తరణసెంట్రల్ లైట్ పనులను మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, సర్పంచ్ మాధవరావులు పరిశీలించారు. పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక చొరవతో మణుగూరు బస్ డిపో సమీపం నుండి కూనవరం వరకు చేపట్టిన రహదారి విస్తరణ (రోడ్డు వైడెనింగ్), ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మాదాడి రాజేష్, రహీం పాషా, కోలపిన్ని మానస, కృష్ణవేణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, జీవి, యాకుబ్ అలీ, కొమరం రామ్మూర్తి, సాంబశివరావు, కుమార్, చలపతి రావు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి సివిల్ ఉద్యోగుల మానవత్వం

### - మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 09:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ, ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన ఇరపా నాగేశ్వరరావు కుటుంబానికి సివిల్ విభాగం అధికారులు, ఉద్యోగులు రూ. 25,000 ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం నాగేశ్వరరావు స్వగృహమైన ఉడతానిగుంపులో జరిగిన ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా డీజీఎం (సివిల్) గరిమెళ్ళ శివప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని బాధిత కుటుంబానికి నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగేశ్వరరావు అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, తమ వంతు కర్తవ్యంగా బాధిత కుటుంబానికి అండగా నిలబడటం బాధ్యతగా భావించి ఈ సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఈ ప్రవీణ్ కుమార్, సూపర్‌వైజర్లు జె. ప్రవీణ్, వత్సవాయి రవివర్మ, సీనియర్ ఫిట్టర్ మోహన్ రావు, శ్రీనివాస్, ఇతర సివిల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వర్తక సంఘం

### - బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం



**పినపాక,ప్రభాతవార్త,జూన్ 9:**

ఆపదలో ఎవరున్నా తాము ఉన్నామంటూ ముందుకు వచ్చి మానవత్వం చాటుకోవడానికి ఏడూళ్ల బయ్యారం వర్తక సంఘం సభ్యులు ఎప్పుడూ ముందుంటారనే మరొకసారి రుజువు చేశారు.మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పులపగిరి రాజేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం సభ్యులు అండగా నిలిచారు.వర్తక సంఘం అధ్యక్షుడు గుండు సురేష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మంగళవారం 10,000 నగదు ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని రాజేష్ భార్య దేవకికి స్థానిక సర్పంచ్ అనిత చేతుల మీదుగా అందజేశారు.ఇటీవలే భర్తను కోల్పోవడం,కుమారుడు దివ్యాంగుడు కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి మానవతా దృక్పథంతో ఈ సహాయం అందించినట్లు వర్తక సంఘం అధ్యక్షుడు గుండు సురేష్ తెలిపారు.భవిష్యత్తులో బాధిత కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమకు ఏడూళ్ల బయ్యారం వర్తక సంఘం సభ్యులు సహాయాన్ని అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు కమలాకర్, సలహాదారులు వెన్న భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ వెలదండి లక్ష్మణరావు, గంజాయి మురళి, మోహన్‌రావు,జాడి రాంబాబు,జాడి మహేష్, వేణుగోపాల చారి, వల్లభోజు లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 10 ధర్నాకు ప్రజలంతా తరలిరావాలి: ఎండి అబ్దుల్ రషీద్

**మహబూబాబాద్, జూన్ 9:(ప్రభాత వార్త);**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 10న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న భారీ ధర్నాను ప్రజలు, రైతులు, కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ పిలుపునిచ్చారు.సిపిఐ మహబూబాబాద్ జిల్లా సమితి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి నెలకు రూ.4,000 పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయడంతో పాటు కొనుగోలు చేసిన మొక్కజొన్న పంట బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధీజిల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి పథకాన్ని కొనసాగించాలని, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విషయంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ప్రజల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న జూన్ 10 ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎండి అబ్దుల్ రషీద్ విజ్ఞప్తి చేశారు.




## అగ్ని వీర్‌లో గిరిజన విద్యార్థుల ప్రతిభ

### - మిట్ట గూడెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి బండారుపల్లి

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 09:**





తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మణుగూరు నుంచి ఇటీవల వెలువడిన అగ్నివీర్ ఫలితాలలో బి.జనార్ధన్ఎంపిసిఎస్, సాంబశివరావు. ఈపిపి గ్రూప్ నుంచి ఇద్దరు గిరిజన విద్యార్థులు భారత దేశ రక్షణ రంగంలో సేవలు అందించడానికి ఎంపిక అయ్యారు.వీరి ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండారుపల్లి రవి,కళాశాల స్టాఫ్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

## మిడిదొడ్ల నాగేశ్వరరావు మరణం కార్మికోద్యమానికి తీరని లోటు

### - ఐఎఫ్ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి. అనురాధ

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 09:** మణుగూరులో ఐఎఫ్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు (57) అనారోగ్యంతో సోమవారం మరణించిన విషయం తెలిసిందే. మంగళవారం మణుగూరులో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎస్.డి. నాసర్ పాషా అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది.ఈ సభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కా. జి. అనురాధ మాట్లాడుతూ... మణుగూరు విప్లవ కార్మికోద్యమంలో నాగేశ్వరరావు నిబద్ధత కలిగిన నాయకుడిగా ఎదిగాడన్నారు. గత 28 సంవత్సరాలుగా కార్మికుల పక్షాన, ప్రజల పక్షాన వారి సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలకు నాయకత్వం వహించాడని కొనియాడారు. మణుగూరు ఏరియాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఎదిగాడని, నాగేశ్వరరావు మృతికి ఐఎఫ్‌టియురాష్ట్ర కమిటీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు .ఈ సంతాప సభలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఎ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె. సీతారామయ్య, పీ వో డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, టి యు సి ఐ జిల్లా నాయకులు ఆర్ మధుసూదన్ రెడ్డి , టీడీపీ జిల్లా నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కె. రమణయ్య, సిఐటియు నాయకులు మచ్చా నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు ఎం.డి. ఖాసిం, ఐఎ న్ టీ యూ సీ నాయకులు జి. సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, పట్టణ అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, తీళిళీ నాయకులు పి. శ్రీనివాస్, ఆర్టీసీ జేఏసీ నాయకులు ఏ కృష్ణ,వ్యాపార సంఘం నాయకులు నూకల రాజు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్.కె. పాషా, నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె. సాంబయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కె. సారంగపాణి, సీనియర్ నాయకులు తోడేటి నాగేశ్వరరావు, డి. ప్రసాద్, ఆంగోత్ మంగీలాల్, పీ వై ఎల్ జిల్లా నాయకులు ముసలి సతీష్, పీ డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రణయ్ కుమార్, సాధనపల్లి రవి, పట్టణ ప్రముఖులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై సంతాపం తెలిపారు.



# కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

**ఇల్లందు, జూన్ 9, ప్రభాతవార్త:** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మంజూరైన 33/11 కెవి నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి రెవెన్యూ స్థలాన్ని మంగళవారం ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము లు విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. మర్రిగూడెం గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తిచేసి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్తి రమేష్, పోలారం ఉప సర్పంచ్ ధరావత్ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# లోక్ అదాలత్‌తో త్వరిత న్యాయం సాధ్యం

**- జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి**

**- జడ్జి స్వరూప కాటం**

**ఇల్లందు, జూన్ 9, ప్రభాతవార్త:**



సామాన్య ప్రజలకు వేగవంతమైన, సులభమైన న్యాయం అందించడంలో జాతీయ లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం అన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.మంగళవారం సాయంత్రం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల ఎస్.హెచ్.ఓలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి స్వరూప కాటం మాట్లాడుతూ, రాజీ పడదగిన కేసులను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించడం ద్వారా ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి ఇరువర్గాల మధ్య సమన్వయం తీసుకురావాలని, పెద్ద సంఖ్యలో కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా చిన్నచిన్న వివాదాలు త్వరగా పరిష్కారమై కోర్టులపై భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, ఇల్లందు కోర్టు పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల ఎస్.హెచ్.ఓలు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంకు కార్మికుల వేతనాలు పెంచాలి: తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్

**ఇల్లందు అర్బన్, జూన్, 9, ప్రభాతవార్త:**



పెరిగిన ధరలకు అనుగుణంగా పెంకు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రెండో రోజు సమ్మె కొనసాగింది.నెహ్రూనగర్‌లోని ఉషా ఫ్యాక్టరీ వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ సంఘీభావం తెలిపారు. కార్మికుల డిమాండ్లు న్యాయమైనవేనని, పెరిగిన జీవన వ్యయాలకు అనుగుణంగా యాజమాన్యం వేతనాలు పెంచాలని ఆయన కోరారు.కార్మికులతో వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని యాజమాన్యానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే పాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గ రవి, కోశాధికారి వంగూరి వెంకన్న పాల్గొన్నారు.

# 14న ఇల్లందులో రెండు రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు

**- బ్రోచర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఇల్లందు అర్బన్, జూన్ 6,ప్రభాతవార్త:**




బాల, సాయి జ్ఞాపకార్థం వెంకట్ డ్యాన్స్ అకాడమీ మరియు వీబీసీసీ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ ఆదివారం ఇల్లందులోని సీఈఆర్ క్లబ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీల బ్రోచర్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువ కళాకారులకు ఇటువంటి పోటీలు తమ ప్రతిభను చాటుకునేందుకు అద్భుతమైన వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.నిర్వాహకులు మాట్లాడుతూ జూన్ 14వ తేదీ ఉదయం 9 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ విభాగాల్లో జూనియర్, సీనియర్ కేటగిరీలతో పాటు సోలో, డ్యూయెట్ ప్రదర్శనలకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.పోటీదారులు తమ నృత్య గీతాలను పెన్‌డ్రైవ్ లేదా మొబైల్ ఫోన్‌లో తీసుకురావాలని సూచించారు. క్లాసికల్ నృత్యానికి 5 నిమిషాలు, ఫోక్ మరియు వెస్ట్రన్ నృత్యాలకు 4 నిమిషాల సమయం కేటాయించినట్లు తెలిపారు.ప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు నమోదైతేనే బహుమతులు ప్రదానం చేయబడతాయని, విజేతల ఎంపికలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రంతో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాల నృత్య కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

**నెల్లికుదురు జూన్ 9 ప్రభాతవార్త :**

ప్రభుత్వ విద్యాలయాలు జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ అన్నారు మంగళవారం కళాశాల నూతన అడ్మిషన్ల కొరకు మండలంలోని రామన్నగూడెం తొర్రూరు మండలంలోని మడిపల్లి గ్రామాల్లో విద్యార్థుల గడపగడపకు అధ్యాపకులు తిరిగి కళాశాలలో చేరవలసిందిగా విద్యార్థులకు చేర్పించవలసిందిగా వారి తల్లిదండ్రులకు సూచించారు ఈ సందర్భంగా వారితో మాట్లాడారు ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని ప్రభుత్వం అనేక వృత్తి విద్య కోర్సుల్లో నెల్లికుదురు కళాశాలకు అవకాశం కల్పించిందని అందులో సాంప్రదాయ కోర్సులతోపాటు డైరీ, సెరికల్చర్, ఈఈటి ఇతర కోర్సులు ఉన్నాయని దీనితోపాటు విద్యార్థులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం తోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుందని విశాలమైన మైదానం,ఆహ్లాదకరమైన వాతావరణంతో బోధన జరుగుతుందని తల్లిదండ్రులు లక్షలకు లక్షలు పోసి ప్రైవేటు కళాశాలల్లో చేర్పించి ఆర్థికంగా ఇబ్బందులు పడే కంటే ప్రభుత్వ కళాశాలల్లో పిల్లల్ని చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన వెంట అధ్యాపకులు కందికొండ బాబు, ముక్కెర ప్రకాష్ బాబు, సతీష్, సుభాష్ తదితరులు ఉన్నారు

# భవిష్యత్తు గులాబీమయం

**- రావులపల్లి రాంప్రసాద్**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**





రాష్ట్రంలో ప్రభుత్వం పై ప్రజలు విసుగు చెందారని భవిష్యత్తు అంతా రాష్ట్రంలో గులాబిమయం కానున్నది పార్టీని నిర్మాణ పరంగా ముందుకు తీసుకుపోయి భవిష్యత్తుకు బాటలు వేయాలని... ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించి పార్టీ కమిటీలు పటిష్టంగా నిర్మాణం చేయాలని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ అన్నారు.. మంగళవారం స్థానిక హరిత హోటల్ నందు భద్రాచలం మండల పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని భద్రాచలంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో నిజమైన పేదలకు న్యాయం చేయాలని నిజమైన పేదలకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పోరాడుతుందని ప్రజా సమస్యలపై ప్రతి వార్డులో కమిటీ వేసి పోరాటానికి ముందుకు రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్,ఉడతా రమేష్, రేపాక పూర్ణచంద్రరావు, గోసుల శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కష్టం వస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**నరసింహుల పేట జూన్ 9 ప్రభాతవార్త**

కార్యకర్తలకు కష్టమొస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటామని జయపురం గ్రామ సర్పంచ్ రేణుక అశోక్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు చుక్క వెంకన్న అన్నారు. మంగళవారం జయపురం గ్రామానికి చెందిన నరసయ్య ముత్తయ్య అనారోగ్య రీత్యా మృతి చెందగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాము అండగా ఉండి ఆదుకుంటామని వారు పేర్కొన్నారు ఈ పరామర్శ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు నాయకులు వెంకట్ రెడ్డి వాసు భద్రయ్య ఐలయ్య మధుసూదన్ నాగరాజు అశోక్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో మంత్రి పొంగులేటి పర్యటన

### ఇందిరమ్మ ఇళ్ళు, సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు

*దమ్మపేట, జూన్ 9 ప్రభాతవార్త:*

దమ్మపేట మండల ప్రజలకు మెరుగైన గృహ వసతి, మౌలిక సదుపాయాలు, పర్యావరణ అనుకూల సౌకర్యాలను అందించాలనే లక్ష ్యంతో చేపడుతున్న పలు కీలక కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కలిసి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహాలను మండలంలోని పూసుకుంటలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించి లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేద ప్రజలకు సురక్షి తమైన నివాస వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోందని చెప్పారు. ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ఇళ్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. తదనంతరం పట్వారీగూడెం రైతు వేదికలో డబుల్ బెడ్ రూమ్ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఇతర సర్పంచ్‌ల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ నిర్వహించి తానే స్వయంగా పాల్గొని గ్రామస్తుల సమక్షంలో చదివి వినిపించి ఎవరైనా అనర్హులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి అని తెలియ జేశాను అని సమావేశంలో తెలియజేశారు. తదనంతరం అశ్వారావుపేట పట్టణం వరకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలకు పునాది అని పేర్కొంటూ మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, నాయకులు చిన్నశెట్టి యుగంధర్ రావు, తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రాము, విద్యుత్ శాఖ ఏఈ సాయి కిరణ్, ఆరఐ బిక్షమయ్య, జిపిఓ పాప య్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

### !! మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

*అశ్వారావుపేట రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:*

పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్ర మాల్లో పాల్గొని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మామిళ్ళవారిగూడెంలో నిర్వహించిన సభలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష ్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేలకోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో , కొండ రెడ్లు, గుత్తి కోయలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ఏటీ సి కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో స్థల సమస్య ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అశ్వారావుపేట మునిసిపల్ చైర్మన్ జూపల్లి శశిక!!ళరమేష్ ప్రజాప్రతినిధులు, అధికారుల, నాయకులు పాల్గొన్నారు.



## పేటలో 'టీయుడబ్ల్యూజే' డివిజన్ మహాసభ

*అశ్వారావుపేట అర్బన్, జూన్ 9 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో టీయుడబ్ల్యూజే డివిజన్ మహాసభ పీవీ నరసింహారావు అధ్యక్షతన మంగళవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జూగు వెంకట రత్నం, జనుమాల రమేష్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏ జర్నలిస్టుకు ఏ సమస్య వచ్చినా సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అశ్వారావుపేట డివిజన్ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా తిరుమలశెట్టి అప్పారావు, కార్యదర్శిగా కలపాల శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎంవీ కోటధారి, ఉపాధ్యక్షులుగా బేతాళం రామరాజు, బజ్జూరి ఈశ్వరరావు, సహాయ కోశాధికారులుగా మానికల సీతయ్య, గట్టు శ్రీనివాసరావు, తడికమళ్ళ శేఖర్‌లు ఎన్నిక కాగా ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కమిటీ నుండి అద్యక్ష కార్యదర్శులుగా ఎక్ వలిపాషా, కె భాస్కర్, నరాల శంకర్‌లు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీ సభ్యులతో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యద ర్శి నాగచంద్ర, జిల్లా కోశాధికారి ఎస్ శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బమ్మిడి మోహన్, నాయకులు ఆ్బడివిజన్ పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.




## టీయూడబ్ల్యూజే సహాయ కార్యదర్శిగా గట్ల

*దమ్మపేట, జూన్ 9, ప్రభాతవార్త:*

టియుడబ్ల్యూ జే అశ్వరావుపేట డివిజన్ సహాయ కార్యదర్శిగా దమ్మపేట గ్రామానికి చెందిన వార్త (రూరల్) విలేకరి గట్ల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మంగళవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) అశ్వరావుపేట డివిజన్ మహాసభకార్యక్రమాన్ని అశ్వరావుపేట కార్యాలయంలో పివి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టియు డబ్ల్యూ జే, ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి, కోశాధికారుల సమక్షంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులనుఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దమ్మపేట మండలం నుండి అశ్వరావుపేటడివిజన్ సహాయ కార్యదర్శిగా గట్ల శ్రీనివాసరావు, కార్య వర్గ సభ్యుడిగాదృపతి రంజిత్ ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సీనియర్‌పాత్రికేయులు ఎస్‌కె గోరే, చిక్కాల శ్రీనివాసరావు, మూర్తి, తోటమల్లేశ్వరరావు, అక్కం సత్యనారాయణ, బెల్లంకొండ రామారావు, గిద్ద సాయి,వినోద్, ఉమాకాంత్ పాల్గొన్నారు.






## వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

*దమ్మపేట రూరల్ జూన్ 9 ప్రభాతవార్త :*

ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక లో వ్యవసాయ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రము లో సంఘం కార్యాలయంలో సంఘం సీనియర్




నాయకులు బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహా సభ లో అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్, పెట్రోల్,డీజిల్ ధరలను వేంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ లకు అనుకూల విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి ఆ స్థానంలో విబీజీ రామ్ జీ చట్టాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కార్మికుల పొట్ట కొడుతుందని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలీ రూ : 600/ లు 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారించడంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులపై ఫారెస్టు అధికారులు దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు మండలంలోని వివిధ రకాల పనులు చేస్తున్నా వ్యవసాయ కూలీలకు రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల మండల అధ్యక్షులు గా పిల్లి నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి గా కొల్లిపోగు శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 12 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, రమేష్,వేంకటరమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య అభినందన సభకు మంత్రి తుమ్మలకు ఆహ్వానం

*దమ్మపేట రూరల్ జూన్ 9 ప్రభాతవార్త :*

రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజాప్రతినిధుల అభినందన కార్యక్రమానికి



రావాల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 12న హైదరాబాదులోని చంపాపేటలో రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజాప్రతినిధుల అభినందన, సత్కారం, ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుని గండుగులపల్లిలోని వారి నివాసంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలిసి మంత్రిని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, దారా మల్లికార్జునరావు, దారా రమేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్,పెట్రోల్,డీజిల్,నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలి

## - జూన్ 10వ తేదీ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా జయప్రదం చేయండి

## - సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు షేక్.రంజాన్ బి..



**వేంసూర్,జూన్ 9,ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 10 వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని,సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యురాలు ఎస్కె.రంజాన్ బి కోరారు.వేంసూర్ లోని ఏకలవ్య నగర్ లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,వంట గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరల పెరుగుదలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని,సామాన్యుల పరిస్థితి అగోమేగోచరంగా మారిందని,ధరలు తగ్గించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.అసలే పేదలు బతకటం కష్టంగా ఉంటే ధరల మీద ధరలు పెంచుతూ మోడీ ప్రభుత్వం పేదలపై భారాలు మోపటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.పెరిగిన ధరలకు నిరసనగా రేపు 10 వ తేదీ న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో వేంసూర్ శాఖా కార్యదర్శి ఎస్కె.లాల్ మహమ్మద్,వెంకటమ్మ,ఇట్టా.వెంకటేశ్వరావు,సీతమ్మ,మరియమ్మ,జమలమ్మ, అన్నపూర్ణమ్మ,తదితరులు పాల్గొన్నారు.




# గిరిజనులను గాయపరిచిన ఫారెస్ట్ అధికారులపై కేసులు పెట్టాలి..

## - సిపిఐ యంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి....

**సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త:**






గిరిజనులపై దౌర్జన్యం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోర్ట్ రంగారావు జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మంగళవారం సత్తుపల్లి లో జరిగిన ప్రదర్శన ధర్నాల్లో వారు డిమాండ్ చేశారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనం నుంచి కాకర్లపల్లి రోడ్డు నాగరాజు హోటల్ పాత బస్టాండ్ రోడ్డు, రింగ్ సెంటర్ బస్టాండ్ మీదుగా ప్రదర్శన నిర్వహించి మండల తహసిల్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ పున్నం సత్యనారాయణకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి గుడిపాడు గిరిజనుల పోడు సాగు చేసుకుంటు ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు ఎదుర్కొని నిలబడ్డారు. చివరకు గతంలో హద్దులు పెట్టి ఫారెస్ట్ అధికారులు ఫ్రెంచ్ కొట్టి 80 ఎకరాల గిరిజనులకు కేటాయించారు. 60 ఎకరాలకు పట్టాలి ఇచ్చి ఉద్వేశపూరకంగానే 20 ఎకరాలకు సర్వే చేసి పట్టాలు ఇవ్వలేదని అనేకసార్లు ఆ భూముల్లో పంటలు పీకేసారని వీటివల్ల తిరిగి రెండోసారి ట్రెన్స్ కొట్టి 20 ఎకరాలు ఆదివాసులకు చెందకుండా చేశారని ఆ భూములు మహిళలు తమ చేలల్లో పనికి పోయిన ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేయడం తన్నడం మహిళల మహిళలపై జీపు ఎక్కించేత్తం చేయటం అక్రమంగా ఒక మహిళ కాలు విరుగొట్టడం చూసి దుర్మార్గం దౌర్జన్యం చేశారని వారు అన్నారు. ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాన్ని తక్షణ ఖండిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసీల పోడు భూములలో కందకాలు తీసే గిరిజన వ్యతిరేక చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఏ వెంకటరెడ్డి, జిల్లా నాయకులు గోకినపల్లి లలిత, గంట శ్రీను ,అమర్లపూడి శరత్, తాటి రాజు, ఎస్కె లాల్మియా, బీరెల్లి లాజర్, డి శ్రీనివాసరావు, కోర్సు వెంకటేష్ కందిమల్ల నాగప్రసాద్, రాజారావు, నాగరాజు, శ్రీనివాసరావు, వెంకట నరసమ్మ, బేతి దుర్గ ,చెల్లమ్మ రజిని రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధి ఎప్పుడు..?

## - భక్తుల నిరీక్షణకు ముగింపు ఏది?

## - సోమశేఖర్ పరిమి, భద్రాచలం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని భద్రాచలం ప్రముఖులు పరిమి సోమశేఖర్ తన ఆవేదనను మంగళవారం ప్రభాతవార్త ద్వారా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు...

దశాబ్ద కాలంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక, పర్యాటక రంగాల్లో ఊహించని మార్పులు వచ్చాయి.ప్రముఖ దేవాలయాలు, పర్యాటక కేంద్రాలు గత పదేళ్లలో సరికొత్త రూపు సంతరించుకుని భక్తులను, పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న వేళ ఐదు సంవత్సరాల క్రితం చూసిన అనేక క్షేత్రాలను ఇప్పుడు సందర్శిస్తే... అక్కడ జరిగిన మార్పులు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులు భక్తులకు కనువిందు చేస్తున్నాయని, ఇటీవల ద్వారకా తిరుమల, అన్నవరం, సింహాచలం వంటి ప్రముఖ దేవాలయాలను సందర్శించినప్పుడు అప్పటికి, ఇప్పటికీ ఉన్న వ్యత్యాసం స్పష్టంగా కనిపించింది (అరసవిల్లి, శ్రీకూర్మం క్షేత్రాల్లో ఆశించిన మార్పు లేకపోయినప్పటికీ). భక్తుల సౌకర్యాలు, పరిసరాల సుందరీకరణ, మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడటంతో ఆయా క్షేత్రాలకు భక్తుల రాక కూడా భారీగా పెరిగిందని తెలిపారు.

## - మారని భద్రాద్రి చిత్రం:

## - రెండు దశాబ్దాలుగా అదే పరిస్థితి

తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా, కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన మన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉండటం బాధాకరం. ఇరవై సంవత్సరాల క్రితం ఈ క్షేత్రం ఎలా ఉందో, నేడు కూడా దాదాపు అదే పరిస్థితిలో దర్శనమిస్తోంది. అభివృద్ధికి బీజం పడటం, ప్రభుత్వం స్పందించి ప్రణాళికలు రూపొందించడం, నిధులు విడుదల కావడం వరకు అంతా కాగితాల్లో జరుగుతున్నా... ఆ పనులు పూర్తిస్థాయిలో ఎప్పుడు క్షేత్రస్థాయికి వస్తాయన్నది మాత్రం ఇప్పటికీ లక్షప్రశ్నగానే మిగిలిపోయింది.

## - ముంచుకొస్తున్న సమయం

వచ్చే 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో భద్రాచలం పట్టణాన్ని, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల కోసం ఘాట్లను ఆధునీకరించాలి. వరద ముప్పు నుంచి రక్షించే కరకట్టను పర్యాటక కేంద్రంగా మార్చాలి.ఆలయ మాడవీధులను విస్తరించి భక్తుల రద్దీకి అనుగుణంగా మార్చాలి. పర్యాటక కేంద్రంగా విరాజిస్థానికులకు జీవనోపాధి

ఒక ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందితే అది కేవలం భక్తులకే కాకుండా స్థానిక ప్రజల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. భద్రాచలం పురోగతి సాధిస్తే ఇక్కడి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఇలా ఎన్నో కుటుంబాల జీవనోపాధి ఈ క్షేత్రంపైనే ఆధారపడి ఉంది. కాబట్టి, భద్రాద్రి శ్రీరాముడి క్షేత్ర వైభవానికి తగ్గట్టుగా భద్రాచలం పట్టణం కూడా సమాంతరంగా అభివృద్ధి చెందాలన్నది స్థానికుల బలమైన ఆకాంక్ష ఆకాశాన్ని తెలిపారు.

రామాలయం అభివృద్ధికి బీజం అయితే పడింది... కానీ ఆ బీజం ఎప్పుడు మొలకెత్తి, భక్తులకు ఎప్పుడు ఫలితాలను ఇస్తుందో తెలియక అందరిలోనూ నిరాశే మిగులుతోందని,తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రముఖ దేవాలయాలు అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుంటే, భద్రాద్రి మాత్రం వెనుకబడిపోవడం సరికాదని,2027 గోదావరి పుష్కరాల నాటికైనా భద్రాచలం రామాలయం మరియు పట్టణం మహా వైభవాన్ని సంతరించుకోవాలని, భక్తుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడాలని కోరుకుందామని పేర్కొన్నారు.

# రెండు రోజులపాటు జరిగిన కేంద్ర కౌన్సిల్ సమావేశాలు....

## - నాయకుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన కేంద్ర కౌన్సిల్ సమావేశం...

## - సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్...




**సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తల్లో కేంద్ర కౌన్సిల్ సమావేశాలు పోరాట స్ఫూర్తిని నింపిన ఈ సమావేశాల్లో కార్మికుల సమస్యలు, సంస్థ భవిష్యత్, కార్మిక సంక్షేమం, ఉద్యోగ భద్రత, పెండింగ్ డిమాండ్లపై విస్తృతంగా చర్చించారు. అనంతరం యాజమాన్యం అవలంబిస్తున్నమొండివైఖరికి నిరసనగా సుమారు 30 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ఏఐటీయూసీ అగ్ర నాయకత్వం జీఎం (పర్సనల్)కు అందజేసింది.ఈ సందర్భంగా సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమ అంశాలపై ప్రభుత్వం, యాజమాన్యం అవలంబిస్తున్న నిరక్ష ్య ధోరణిపై కేంద్ర కౌన్సిల్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు. గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నప్పటికీ, యాజమాన్యం సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పదోన్నతులు, వారసత్వ ఉద్యోగాలు, వైద్య సదుపాయాల మెరుగుదల, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మిక సంక్షేమానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సింగరేణి కార్మిక ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయన, ప్రభుత్వం యాజమాన్యం కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ముందుకు రాకపోతే నిరవధిక సమ్మెతో పాటు రాజీలేని పోరాటాలు తప్పవని హెచ్చరించారు.రానున్న రోజుల్లోయూనియన్ ఇచ్చే పోరాట పిలుపులకు సత్తుపల్లి ప్రాంత నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్దఎత్తున స్పందించి ప్రతి ఉద్యమంలో భాగస్వాములు కావాలని తద్వారా సింగరేణి సంస్థ ను కాపాడుకోవాలని సుధాకర్ కోరారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిందే

**బయ్యారం,ప్రభాతవార్త,జూన్ 9**

.పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు విద్యావైద్య ఖర్చుల భారం, కుటుంబ పోషణకు పెరుగుతున్న వ్యయాల నేపథ్యంలో పెంకు కార్మికుల వేతనాలను తక్షణమే పెంచాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ డిమాండ్ చేశారు.కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ట్రైల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని పెంకు ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది.తమ వేతనాలను పెంచాలని, పనికి తగిన గౌరవప్రదమైన జీవన వేతనం కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా నెహ్రూనగర్‌లోని ఉషా పెంకు ఫ్యాక్టరీ వద్ద కార్మికులను కలిసిన అశోక్ వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “పరిశ్రమల అభివృద్ధికి కార్మికులే వెన్నెముక. వారి శ్రమతోనే యాజమాన్యాలు లాభాలు ఆర్జిస్తున్నాయి. కానీ కార్మికుల జీవన ప్రమాణాలు మాత్రం రోజురోజుకూ దిగజారుతున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం అన్యాయం“ అని విమర్శించారు.తెలంగాణ ట్రైల్స్ వర్కర్స్ యూనియన్ పలుమార్లు యాజమాన్యాలతో చర్చలు జరిపేందుకు ప్రయత్నించినప్పటికీ, ఫ్యాక్టరీ యాజమాన్యాలు స్పందించకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నాయని ఆరోపించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు వారి పోరాటానికి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అండగా నిలుస్తుందని,అవసరమైతే ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు.

# వేశ్య కాంతల చెరువును" మింగేస్తున్న వైట్ కాలర్స్



ఆక్రమణ గురైన వేశ్యకాంతల చెరువు

### దోసుకునోళ్లకే దోచుకున్నంత...

### ఆక్రమణకు గురైన చెరువు, ఎఫ్ టి ఎల్, ప్రదేశం

**సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త**

సత్తుపల్లి రైతాంగానికి ఆయువుపట్టుగా ఊరు ముందు ఉన్న వేశ్య కాంతల చెరువు ఆక్రమణదారుల చేతిలో బందీగా, వైట్ కాలర్స్ నిలువునా చెరువునే మింగేశారు. సత్తుపల్లి పట్టణం విద్యా, వైద్య, వ్యాపార, రంగాల్లో దినదినాభివృద్ధి చెందటం, దీనికి తోడు సిరులు కురిపిస్తున్న సింగరేణి కాలరీస్, ఉండటంతో నగరంలో భూములు రేట్లు ఆకాశాన్ని అంటుతు న్నాయి. కొందరు అక్రమార్కులు వేశ్య కాంతల చెరువు మీద కన్నేసి, చెరువుశికం భూములతో పాటు, పక్కనే ఉన్న ఎన్టీఆర్ కాలువ ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్ టి ఎల్)బాగాన్ని కూడా ఆక్రమించుకొని కొంతమంది పక్కా గృహాలు నిర్మించుకొని, కొందరు భూములు సాగు చేసుకుంటున్నట్లు ప్రజలు, ప్రజా సంఘాల నుంచి తీవ్ర ఆరోపణలువస్తున్నాయి. రెవెన్యూ రికార్డులు ఆధారంగా సర్వే నంబర్లు 13, 19,లలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ కొంత మంది ప్రబుద్ధులు గడిచిన గద్దెనెక్కిన పెద్దలతో, పలుకు బడితో ఎఫ్ టి ఎల్, ప్రదేశాన్ని సైతం లెక్కచేయకుండా ఆక్రమించు కొని దోచు కున్నోళ్ళకే, దోచుకున్నంత తీరుగా పక్కనున్న పట్టా నెంబర్లుతో రిజిస్ట్రేషన్లు చేసుకొనిదర్జాగా అనుభవిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది వైట్ కాలర్స్ ఎన్టీఆర్ కెనాల్ సమీపంలో బఫర్ జోన్ కింద 30 మీటర్ల పరిధి దాటి ఉండాలనే నిబంధన లకు తూట్లు పొడిచి గృహాలు కూడా నిర్మించుకొని దొంగ పట్టా నెంబర్లు వేసుకొని రిజిస్ట్రేషన్‌లో చేయించుకొని నివాసం ఉంటున్నారని ప్రజలు, ప్రజా సంఘాలు నుండి తీవ్ర ఆరోపణలు వస్తు న్నా యి. కొందరు తెలివిగా ప్రభుత్వ నెంబర్ లైనా 13, 19, సర్వే నెంబర్లు లలో ఆక్రమిం చుకొని సాగు భూములతో పాటు, నివాసాలు సైతం ఏర్పాటు చేసుకొని, పక్కనే ఉన్న పట్టా నెంబర్లు అయినా 3,4, 22, 24, 118, సర్వే నంబ ర్లులను తెలివిగా రిజిస్ట్రేషన్లు చేపించుకొని అను భవిస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు లేకపోలేదు.

**చెరువు విస్తీర్ణం 330 ఎకరాలు.....**

సత్తుపల్లి పట్టణ రైతాంగానికి ఆధారంగా ఉన్న వేశ్యకాంతల చెరువు విస్తీర్ణం 330 ఎకరాలుగా నీటిపారుదల శాఖ అధికారుల రికార్డులు బట్టి తెలుస్తుంది. ఇందులో ఎన్టీఆర్ కెనాల్కు 35 ఎకరాలకు పోగా మిగిలిన 295 ఎకరాలు చెరువు గా అధికారులు లెక్కల ప్రకారం విస్తీర్ణం ఉండాల్సింది. ఈ చెరువు కింద 700 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 1000 మందికి పైగా రైతుల భూములకు సాగునీరు ప్రతి ఏటా వరి పంటకు అందిస్తుంది. అలాంటి ఈ చెరువు లోతట్టు ప్రాంతం ఆక్రమణలకు గురై నేడు 200 ఎకరాలు కూడా ఉంటుందో లేదో అని రైతులు, ప్రజా సంఘాలు, అనుమానాలు వ్యక్తం చేస్తు న్నాయి. నీటిపారుదల శాఖ అధికారులు, రెవె న్యూ శాఖ అధికారులు సంయుక్తంగా వారి నక్షా, రికార్డులు, ప్రకారం నిబద్ధతతో చెరువులోతట్టు, బయట, సమగ్రంగా సర్వే చేస్తే రైతులు, ప్రజల, ప్రజాసంఘాల, యొక్క అనుమానాలు నివృత్తి అవుతాయని పేర్కొంటున్నారు.

**నీటిపారుదల డి ఈ సతీష్ వివరణ...**

సత్తుపల్లి వేశ్యకాంతల చెరువు ఆక్రమణ దారుల చేతిలో గురైందని మంగళవారం ప్రభాత వార్త నీటిపారుదల శాఖ డిఈఈ సతీష్ దృష్టికి తీసుకెళ్లగా రికార్డు ప్రకారంగా రెవెన్యూ శాఖ, నీటి పారుదల శాఖ లా సంయుక్తంగా సర్వే చేసి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# జాతీయ బ్యాంకులను మరిపించే విధంగా కోపరేటివ్ బ్యాంకు సేవలు

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

### ఏడాది లోగా పాలేరుకు గోదావరి జిల్లాలు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర వెల్లడి

**నేలకొండపల్లి జూన్ 9 ప్రభాతవార్త:**

జాతీయ బ్యాంకులను మరిపించే విధంగా కోపరేటివ్ బ్యాంకులు సేవలు అందిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకు సేవలను ప్రభుత్వం అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. మంగళవారం చెరువుమాదారం గ్రామం నందు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచి కార్యాలయంను రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



చేశారు. అనంతరం, జరిగిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు కోపరేటివ్ అంటే రైతులకు మాత్రమే పరిమితం గా ఉండేదని ఇప్పుడు ప్రతి పెద్ద గ్రామంలో కోపరేటివ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నారనిఆయన తెలిపారు. కోపరేటివ్ సెక్టార్ కు ఒక్కరూ సహకరించడం వల్లే బాగున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని పంటలు పండించే నియోజకవర్గం పాలేరు ప్రాంతమని చెప్పారు. ఏడాదిలోగా పాలేరు ప్రాంతంకు గోదావరి జలాలు వస్తాయన్నారు. రైతులను బాధపెట్టిన వారు ఇప్పుడు రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారని ఆయన అన్నారు.పక్క రాష్ట్రంలో మొక్కజొన్న కొనటం లేదని ఆ ప్రాంత రైతులు ఇక్కడ రైతుల పేరు మీద అమ్ముకుంటున్నారని ఆయన చెప్పారు. పని చేసిన ప్రభుత్వంని ఆశీర్వదిస్తే ప్రజల బ్రతుకులు బాగుంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురామ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ,సీపీ సునీల్ దత్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, మంగాపురం గ్రామ సర్పంచ్ దీరావత్ అశోక రాణి, రాజారాంపేట సొసైటీ చైర్మన్ బాలాజీ, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, నంబూరి రామారావు, నల్లాని మల్లికార్జున్, మామిడి వెంకన్న, ధీరావత్ రాధాకృష్ణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ , కోపరేటివ్ బ్యాంక్ అధికారులు, మండల అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఖమ్మం ఘటనపై మాజీ ఎంపీ నామ ఆగ్రహం

### నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,జూన్ 09**

ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అత్యాచారం చేసి భవనం పై నుంచి తోసేయడం అమానుషమని ఖండించారు. చిన్నారులపై ఇలాంటి పైశాచిక దాడులు సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి అత్యంత కఠినంగా శిక్షి ంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేరస్తుల గుండెల్లో భయం పుట్టేలా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా కఠిన చర్యలుతీసుకోవాలనిఆయన అన్నారు.

## జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ..

### టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై స్పందించిన మంత్రి..

### కలెక్టర్, డీఈవోలకు సూచిస్తానని వెల్లడి



**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,జూన్ 09**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పం దించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 !! ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతి పత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రంలో పేర్కొంది. అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి వారిని అవకాశం ఉన్న మేరకు ఆదుకోవాల్సి న అవసరం ప్రభుత్వంపై ఉన్నదని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు సామాన్యునికి అందుబాటులో లేవని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవటం భారం అవుతోందని పేర్కొన్నారు . ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో సెక్షన్ కు నలుగురు చొప్పున పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా ఏ ఒక్కచోటా ఇది సక్రమంగా అమలు అవుతున్న దాఖలాలు లేవన్నారు. పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన జర్నలిస్టుల పిల్లల విషయంలోనైనా ఇది అమలయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా... సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం తరఫున ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని మంత్రి స్పష్టతనిచ్చారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, యాకేష్, గణేష్, పెండ్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు,కరణబాబు, రాజేష్ పాల్గొన్నారు.